ధర్మాన్ని ఆచరిస్తే విజయం సాధించొచ్చు



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 02 నవంబరు, 2026 | పేజీలు :08

వర్షంతో పంటలకు జీవం

రైతుల ముఖాల్లో ఆనందం
గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల్లో కురిసిన భారీ వర్షం



ప్రజాపక్షం/గూడూరు; మహబూబాబాద్ జిల్లా గూడూ రు కొత్తగూడ గంగారం మండలాల్లో ఆదివారం కురిసిన భారీ వర్షం రైతులకు కొంత ఉపశమనం కలిగించింది. వర్షాలు లేక ఎండిపోతున్న పంటలకు ఈ వర్షం జీవం పోసినట్లయ్యాయి. అనుకూల వాతావరణ పరిస్థితులతో ఇప్పటికే పంటలు దెబ్బతింటున్న తరుణంలో వర్షం కురవడంతో రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. ప్రస్తు తం వరి పంట చేతికొచ్చే దశలో ఉండగా ఆశించిన స్థాయి లో వర్షాలు కురవకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పలు ప్రాంతా ల్లో పంటలు ఎండిపోతుండగా చెరువుల్లోనూ నీటి నిల్వలు తగ్గిపోవడం రైతులను కలవరపెడుతోంది. సాగు చేసిన పంటలను కాపాడుకోవడానికి రైతులు పడుతున్న ఇబ్బందుల మధ్య ఆదివారం కురిసిన వర్షం కొంత ఊరటనిచ్చింది. ఈ తరుణంలో గూడూరు కొత్త గూడ గంగారం మండలాల్లో పలు ప్రాంతాల్లో కురిసిన వర్షంతో పొ లాల్లో తేమ పెరిగి పంటలకు కొంత మేలు చేకూరనుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అయితే పంటలు పూర్తిస్థాయిల్లో కోలుకోవాలంటే మరిన్ని వర్షాలు కురవాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు.

సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనులు మరింత వేగవంతం

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అభివృద్ధి పనుల పరిశీలన



ప్రజాపక్షం/హనుమకొండ : నూతనంగా నిర్మిస్తున్న వరంగల్ ఎంజీఎం మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సంబంధిత అధికారులను, నిర్మాణ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు.ఆదివారం వరంగల్ ఎంజిఎం మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనులలో భాగంగా వెలుపల జరుగుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులను పనుల ప్రస్తుత స్థితిగతులు, ఇప్పటివరకు పూర్తయిన పనులు, వివిధ విభాగాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి గురించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... హాస్పిటల్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఆర్ అండ్ బీ ఎస్ఈ సురేష్ బాబు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ రాజ్‌కుమార్, ఆర్ అండ్ బీ ఈఈ దేవిక చౌహాన్, ఇతర అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

20వ రోజుకు చేరిన
ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మె

గ్రామీణ వైద్య సేవలకు తీవ్ర అంతరాయం..
పేద రోగులకు తప్పని ఇబ్బందులు
ఉద్యోగులను క్రమబద్ధీకరించి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి



ప్రజాపక్షం/భూపాలపల్లి: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారంతో 20వ రోజుకు చేరుకుంది. ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ సమ్మె కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మె కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పేద ప్రజలు, గర్భిణులు, చిన్నపిల్లలు, ఇతర రోగులు సకాలంలో వైద్య సేవలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవడంబాధాకరమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని, ఇతర న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఉద్యోగులతో చర్చలు జరిపి సమ్మెకు ముగింపు పలికేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బడితల రమేష్, ప్రధాన కార్యదర్శి మధు, కార్యనిర్వాహక అధ్యక్షుడు వెంకటేష్, ఉపాధ్యక్షుడు డాక్టర్ రఘు రాం, సలహాదారులు శ్రీనివాస్, ప్రభాకర్, జిల్లా సమన్వయకర్త ప్రవీణ్, డాక్టర్ జగదీష్, ప్రచార బాధ్యుడు రాజు, డాక్టర్ విజయ్, డాక్టర్ బాలకృష్ణ, కృష్ణవేణి, పార్వతి తదితరులతో పాటు గ్రామీణ ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది నర్సులు, ఔషధ పంపిణీ అధికారులు, ఒప్పంద ఉద్యోగులు పాల్గొన్నారు.

సంక్షోభంలో కూరుకుపోయిన బిసి సంక్షేమ హాస్టళ్లు

మాజీ మంత్రి హరీష్‌రావు



ప్రజాపక్షం/ సిద్దిపేట : బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వసతులతో కళకళలాడిన బిసి సంక్షేమ హాస్టళ్లు.. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. ఆదివారం రాత్రి సిద్దిపేటలోని క్యాంపు కార్యాలయంలో బిసి వెల్ఫేర్ హాస్టల్స్ అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి హాస్టళ్లలో సరుకుల సరఫరా, డైట్ బిల్లులు, మౌలిక సదుపాయాలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులతో, వార్డెన్లతో హరీశ్ రావు సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ..గతంలో జిల్లా యూనిట్, స్కూల్ యూనిట్‌గా సరుకుల సరఫరా ఉన్నప్పుడు వ్యవస్థ ఎంతో బాగుండేది. కానీ ఈ ప్రభుత్వం సెంట్రలైజ్డ్ సిస్టమ్ పేరుతో నాకోఫ్ ద్వారా సరఫరా చేస్తూ నాణ్యతను పూర్తిగా గాలికి వదిలేసిందన్నారు. సరుకుల్లో ఆయిల్, కారం, బిస్కెట్లు తప్ప మిగతావన్నీ కనీసం ఎక్స్‌పైరీ డేట్ గానీ, ఐఎస్ఐ మార్కు గానీ లేకుండా లూజ్‌గా సరఫరా చేయడం విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడటమేనని,పైగా లోకల్ మార్కెట్ కంటే సెంట్రలైజ్డ్‌పద్ధతిలో ఆయిల్, కారానికి రెట్టింపు ధరలు చెల్లిస్తూ కూడా నాసిరకం కారం, సరుకులు ఇస్తున్నారని ఆరోపించారు. కోడిగుడ్లు కనీస సైజు లేకుండా కేవలం 40 గ్రాముల చిన్న సైజు గుడ్లు ఇస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో కిలో మటన్ ధర రూ. 900 నుంచి రూ. 1,000 ఉంటే.. రూ. 585 కే మటన్ ఇస్తామని టెండర్ వేశారు. ఆ ధరకు మటన్ ఇవ్వడం సాధ్యం కాక, కాంట్రాక్టర్లు నాణ్యత లేని మాంసం, మిగిలిపోయిన బొక్కలు ఇచ్చి చేతులు దులిపేసుకుంటున్నారు. నవంబర్ నెల ప్రారంభమైనా ఇప్పటివరకు హాస్టళ్లకు సరుకులు రాలేదు. వార్డెన్లు ఇండెంట్ పెట్టినా పట్టించుకునే నాథుడే లేదన్నారు. ప్రస్తుతం 7వ తరగతి వరకు రూ. 1,330, 10వ తరగతి వరకు రూ. 1,500 డైట్ ఛార్జీలు ఇస్తున్నారు. బయట నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగినందున ఈ డబ్బులతో కామన్ మెనూ ఇవ్వడం సాధ్యం కావడం లేదు. కాలేజీ హాస్టళ్లలోనూ ఇండెంట్‌కు సరిపడా సరుకులు రావడం లేదు. కాబట్టి వెంటనే మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ విద్యా సంవత్సరం నుంచి బిసిహాస్టల్ విద్యార్థులకు నైట్ డ్రెస్‌లు ఇస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు దాని ఊసే ఎత్తడం లేదన్నారు. బిసి సంక్షేమ శాఖ మంత్రి సిద్దిపేట జిల్లా నుంచే ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ, బిసి హాస్టళ్ల నిధుల కేటాయింపులో సిద్దిపేట జిల్లాపై ప్రభుత్వం తీవ్ర వివక్ష చూపుతోంది. ఆఫీస్ ఎక్స్‌పెండిచర్ కింద గత ఏడాది ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్ భవనాల అద్దెలు కూడా కట్టలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. 2026 ఫిబ్రవరి నుంచి అద్దెలు పెండింగ్‌లో ఉండటంతో ఒక్కో హాస్టల్‌కు రూ. 1.50 లక్షల నుంచి రూ. 2 లక్షల బిల్లులు పేరుకుపోయాయి. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జిల్లాలో హాస్టల్ విద్యార్థుల రీయింబర్స్‌మెంట్ కోసం రూ. 15 కోట్లు విడుదలైతే, కాంగ్రెస్ వచ్చాక గత ఏడాది రూ. 9.55 కోట్లకు తగ్గించారు. ఈ ఏడాది కేవలం రూ. 4 కోట్లు మాత్రమే ఇచ్చారు. డేస్కాలర్ విద్యార్థులకు ఇచ్చే ఎంటిఎఫ్ నిధులను కూడా పెండింగ్‌లో పెట్టారు. బిసి గర్ల్స్ హాస్టళ్లలో ఇంకా సీట్లు ఖాళీగా ఉన్నాయి. హాస్టళ్లలో డ్రైనేజీ, బాత్రూమ్‌లు, కరెంటు సమస్యలు ఉన్నాయని, కొన్ని చోట్ల కాంపౌండ్ వాల్స్ కూలిపోయాయని వార్డెన్లు తెలపగా.. వెంటనే మరమ్మతుల కోసం ప్రతిపాదనలు పంపాలని, నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని హరీశ్ రావు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ శాఖ జిల్లా అధికారులు, హాస్టల్ వార్డెన్లు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతా భావం, దేశభక్తి పెంపొందించుకోవాలి

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నిర్వహించే జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ... దేశ సమగ్రత, సమైక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ముఖ్యంగా యువత సర్దార్ పటేల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ, దేశ అభివృద్ధికి తమవంతు కృషి చేయాలని, ఐక్యతతోనే బలమైన, సమర్థవంతమైన భారతదేశ నిర్మాణం సాధ్యమని నిమ్మల శ్రీనివాస్ పేర్కొన్నారు.

రిసానెట్ 2027 ప్రవేశ పరీక్ష విజయవంతం

ప్రజాపక్షం/హనుమకొండ: హనుమకొండ రెసోనెన్స్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో నవంబర్ 1న నిర్వహించిన రిసానెట్ 2027 (స్కాలర్ షిప్ అడ్మిన్ టెస్ట్)ప్రవేశ పరీక్ష విజయవంతంగా ముగిసింది.ఈపరీక్షకు 3,854 మంది విద్యార్థులు హాజరయ్యారు.ఈసందర్భంగా కళాశాల సంస్థ చైర్మన్ రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలోని ప్రతిభను గుర్తించి,వారి విద్యాసామర్థ్యాన్ని అంచనా వేయడంతోపాటు ఉన్నత విద్యకు అవసరమైన మార్గదర్శకత్వం అందించడమే పరీక్ష ముఖ్యఉద్దేశమన్నారు.కళాశాలపై నమ్మకంతో భారీ సంఖ్యలో విద్యార్థులు హాజరుకావడం అసందంగా ఉందని నాణ్యమైన విద్యతో విద్యార్థులను ఉన్నత లక్ష్యాలవైపు నడిపించేందుకు కృషిచేస్తామని తెలిపారు.

రాష్ట్రస్థాయి అండర్ 14 వాలీబాల్ జట్టుకు వరుణ్

ప్రజాపక్షం/పాలకుర్తి: గూడూరు జెడ్పీహెచ్ ఎస్ విద్యార్థి వరుణ్ రాష్ట్రస్థాయి అండర్ 14 బాలుర వాలీబాల్ జట్టుకు ఎంపికయ్యారు. ఉమ్మడి వరంగల్ జట్టుకు ఎంపికయ్యాడు. ఉమ్మడి వరంగల్ జిల్లా జేఎస్ఎస్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఎంపిక పోటీలలో ప్రతిభ కనబరిచి జట్టులో చోటు సంపాదించారు.ఈ సందర్భంగా ఎంఈవో పోతుగంటి నర్సయ్య వరుణ్‌ను అభినందించారు. చిన్న వయస్సులోనే రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం గర్వకారణమన్నారు. వరుణ్‌కు శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయులు చిట్యాల యాదిని ప్రశంసించారు. ఉపాధ్యాయులు వరుణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలోను రాణించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఎన్‌పిడిసిఎల్ బృందాల అహర్నిషల సేవలు

ప్రజాపక్షం/హనుమకొండ : అర్నబ్ తుఫాన్ ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిని, పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మానవీయ దృక్పథంతో ఆంధ్రప్రదేశ్‌కు అండగా నిలిచింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు టిజిఎన్‌పిడిసిఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి నేతృత్వంలో విద్యుత్ పునరుద్ధరణ పనుల కోసం టిజిఎన్‌పిడిసిఎల్ నుంచి భారీ స్థాయిలో సహాయక బృందాలను ఆంధ్రప్రదేశ్‌కు పంపించారు.మొత్తం 114 ప్రత్యేక బృందాలకు చెందిన 1,127 మంది విద్యుత్ అధికారులు, సిబ్బంది ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. తుఫాన్ కారణంగా దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు తదితర వ్యవస్థలను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరిస్తూ ప్రజలకు వీలైనంత త్వరగా విద్యుత్ సరఫరా అందించేందుకు కృషి చేస్తున్నారు . క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై అధికారులకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తూ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు, పనులను వేగవంతం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని అమలాపురం, రాజోలు, ద్రాక్షారామం, రామవరం, భీమవరం, అయినవోలు, నరసాపురం, కాట్రేనికోన, ముమ్మిడివరం, నడికుడి,



అంబాజీపేట తదితర ప్రాంతాల్లో టిజిఎన్‌పిడిసిఎల్ బృందాలు విస్తృతంగా విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపడుతున్నాయి. ప్రతికూల పరిస్థితులను సైతం లెక్కచేయకుండా సిబ్బంది క్షేత్రస్థాయిలో నిరంతరం పనిచేస్తూ విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తున్నారు.ఈ క్లిష్ట సమయంలో తెలంగాణ విద్యుత్ సిబ్బంది అందిస్తున్న సహకారం పట్ల ఆంధ్రప్రదేశ్ విద్యుత్ అధికారులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం, సోదరభావం, మానవీయ విలువలకు ఈ సహాయక చర్యలు నిదర్శనంగా నిలుస్తున్నాయని, విపత్తుల సమయంలో పరస్పరం సహకరించుకోవడం ద్వారా రాష్ట్రాల మధ్య సుహృద్భావ వాతావరణం మరింత బలోపేతం అవుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

గ్రామ ప్రణాళికా నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు!

ప్రజాపక్షం /వేలేరు : వేలేరు మండలంలోని ఓగ్రామంలో ఇళ్ల నిర్మాణం అడ్డూ అదుపూ లేకుండా కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామపంచాయితీ ని బంధనలు,ప్రణాళికలను తుంగలో తొక్కి గ్రామ అభివృద్ధిని పక్కనపెట్టి కొందరు ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆగ్రామం లో ఇప్పటికే ఉన్న రహదారికి ఇరువైపులా నిర్మాణాలు చే పట్టడంతో భవిష్యత్తులో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడం అధికారులకు,ప్రజాప్రథినిధులకు సవాలుగా మారే పరిస్థితి నెలకొంటుందని ప్రజలు అంటున్నారు. గ్రామాల్లో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిజరగాల్సి ఉండగా,నిర్మాణాల విషయంలో సంబంధిత అధికారులు,పాలకవర్గం సభ్యులు



ముందస్తు పర్యవేక్షణ చేపడుతున్నారా.?లేకా వారి ఇష్టారాజ్యంగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయా? ఇళ్ల నిర్మాణాలు జరుగుతుంటే అధికారు లు, ప్రజాప్రథినిధులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే ప్ర శ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి,నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థకు అవసరమైన స్థలాన్ని గుర్తించి,శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.లేదంటే భవిష్యత్తులో డ్రైనేజీ నిర్మాణం కలగానే మిగిలిపోవడమే కాకుండా ఇళ్లోకి మురుగునీరు చేరే అవకాశం ఉటుందని ఆందోళన వ్యక్తమవుతోంది.

ఓటరు నమోదు కార్యక్రమానికి విశేష స్పందన

ప్రజాపక్షం/కెయుక్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీ బి ఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్ ఆ ధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు అవగాహన కార్యక్రమంలో భాగంగా గ్రావిటీ జూనియర్ కాలేజ్, రాఫ్టర్ అకాడమీ, గీతాంజలి డిగ్రీ కాలేజ్, రామప్ప కోచింగ్ అకాడమీలను సందర్శించి విద్యార్థులు, అధ్యాపకులు, గ్రాడ్యుయేట్లకు ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యుడు దాస్యం వినయ్ భాస్కర్, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, ప్రొఫెసర్ దినేష్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ముఖ్యంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ తమ ఓటును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా వివిధ విద్యాసంస్థల్లోని విద్యార్థులు, అధ్యాపకులు, పట్టభద్రులకు ఓటరు నమోదు ఆవశ్యకతను వివరించి, నమోదు ప్రక్రియపై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ప్రతి అర్హులైన పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించడమే లక్ష్యంగా ఈ అవగాహన కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, విద్యార్థి నాయకులు, కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పట్టభద్రుల ఓటు నమోదు గడువు నవంబర్ 6 వరకు మాత్రమే



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పట్టభద్రులందరూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదు చేసుకోవడానికి నవంబర్ 6వ తేదీ చివరి గడువు అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. సమయం చాలా తక్కువగా ఉన్నందున ఇప్పటివరకు ఓటు నమోదు చేసుకోని పట్టభద్రులు వెంటనే తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరుతున్నానని తెలిపారు. కాబట్టి అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, నవంబర్ 6వ తేదీలోగా తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నానని కోరారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు కావాలి



ప్రజాపక్షం/జఫర్‌గడ్: వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదు కావాలని మండల సమన్వయ కమిటీ సూచన మేరకు క్లస్టర్ గ్రామాలు తిడుగు, సాగరం, కోనాయిచలం గ్రామాల యువతను బీఆర్ఎస్వి విద్యార్థి నాయకుడు పిన్నింటి విజయ్ కోరారు. ఆయా గ్రామశాఖల ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు గ్రామ ఇన్‌చార్జులతో కలిసి ఆయా గ్రామాల్లో ఓటు నమోదు చేసుకోవాలని యువతకు సూచించారు. రాష్ట్రంలో యువతను నమ్మించి నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు పట్టభద్రులకు దొరికిన వజ్రాయుధం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక అని విజయ్ అన్నారు. గతంలో ఓటరుగా ఉన్నప్పటికీ ఈ సారి మళ్లీ నమోదు చేసుకోవాలని, 06వ తేదీ చివరి రోజు కాబట్టి నమోదు కానీ వారు 9121914400 బిఆర్ఎస్ పార్టీ ఓటరు నమోదు కేంద్రాన్ని సంప్రదించాలని విజయ్ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నల్లతీగల రవి, బోరగాని రాజేశ్వర్ రావు, కొప్పుల లింగన్న, తిడుగు ఉప సర్పంచ్ కలకోటి మనోహర్, యువజన నాయకులు నల్లతీగల శ్రీకాంత్, ఆయా గ్రామాల పట్టభద్రుల ఇంచార్జీలు కలకోటి ప్రసన్న, నితిన్ పిన్నింటి, యువ నాయకులు తీగల రాజు, పవన్, హరీష్, రాకేష్, వంశీ, పాల్గొన్నారు.

రైల్వే ట్రాక్‌పై దొరికిన బ్యాగును బాధ్యతాయుతంగా అప్పగించిన కీమెన్

ప్రజాపక్షం/జనగామ టౌన్: జనగామ రైల్వే స్టేషన్ పరిధిలో రైల్వే ట్రాక్‌పై ఒక బ్యాగు కనిపించడంతో విధులలో ఉన్న కీ మెన్ దయానంద్ వెంటనే అప్రమత్తమై సంబంధిత అధికారులను సంప్రదించారు. అనంతరం ఆ బ్యాగును జనగామ స్టేషన్ మాస్టర్‌కు జీఆర్పీ కానిస్టేబుల్ వెంకన్నకు అప్పగించడం జరిగింది. బ్యాగులో విలువైన వస్తువులు ఉన్నట్లు గుర్తించిన కానిస్టేబుల్ నరేష్ నిజాయితితో, బాధ్యతాయుతంగా వ్యవహరించి బ్యాగును అప్పగించిన కీమెన్ దయానంద్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

మహిళల మనోభావాలు దెబ్బతిసేలా బహిరంగ విచారణ?

రాజకీయ జోక్యమే కారణమని ఆరోపణలు

ప్రజాపక్షం / శాయంపేట : మహిళా సంఘాల సభ్యుల నిధులు పక్కదారి పట్టాయనే ఆరోపణల విచారణకు వచ్చిన అధికారులు...రాజకీయ జోక్యం తో గొప్యంగా జరుగల్సిన విచారణ.....బహిరంగంగా ఓపెన్ ఫోరమ్ పెట్టి మహిళా సంఘాల సభ్యులు, విచారణ ఎదురుకోటున్న మహిళల పరువును రచ్చకిడ్చిన అధికారులపై విమర్శలు వస్తున్న సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి... హన్మకొండ జల్లా శాయంపేట మండలం మాందారిపేట గ్రామానికి చెందిన అరుణమ్మ మహిళా సంఘం వివఒ ఆర్థిక లావాదేవిలలో అవినీతి జరిగిందని కొందరు జిల్లా కలక్టర్ గ్రీవెన్స్ సెల్ లో పిర్యాదు చేశారు. విచారణ జరుపడానికి వచ్చిన ఎఒ డిఆర్ డిఒ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఐబిఎబిమ్ రవీందర్ తో పాటు పలువురు అధికారులు గొప్యంగా మహిళా సంఘాల అవినీతి ఆరోపణల విచారణ జరుపకుండా బహిరంగంగా నడి కూడలిలో విచారణ జరిపారు. ఈ విచారణకు స్థానిక సర్పంచ్ కుమారుడు కుక్కల తిరుపతి అధికారులతో కూర్చోవడం చర్చనియాంశంగా మారింది. వివఒఎ అవినీతి ఆరోపణలకు 27 మహిళా సంఘాల ఆర్థిక లావాదేవీలపై విచారణ, రికార్డులు స్వాధీనం గ్రామంలోని మహిళలను విచారించారు. అక్రమాలు జరిగాయా? అనే కోణంలో విచారణ చేసారు. తహరాపూర్ గ్రామానికి చెందిన అరుణమ్మ మహిళా సంఘం వివఒఎవ్యవహారంపై జూన్ 15న హనుమకొండ కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయగా, డిఆర్‌డిఒఅధికారుల ఆదేశాల మేరకు శనివారం గ్రామంలో బహిరంగ విచారణ చేపట్టామన్నారు. మహిళా సంఘాల సభ్యుల పొదుపు, బ్యాంకు లావాదేవీలు, తీ ర్మానాలు,



రిజిస్టర్లను అధికారులు పరిశీలించారు. 2023లో రూ.8 లక్షల బ్యాంకు లింకేజీ రుణానికి సంబంధించి తీసు కున్న అప్పుతోపాటు మిగిలిన మొత్తాన్ని ఇతర సంఘ స భ్యుల ఖాతాలకు మళ్లించినట్లు, ఫోర్జరీ సంతకాల ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. సభ్యుల నుంచి వాంగ్మూలాలు సేకరించడంతోపాటు సంబంధిత రికార్డులను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు.

బహిరంగ విచారణ వెనక అంతర్యం ఏమిటి

ఒక్క ఫిర్యాదుపై ఎందుకు అంత ప్రత్యేకత మాందరిపేట గ్రామం లోని ఓ విఒ లో ఒక్క స్వయం సహాయక సంఘ సభ్యురాలు ఫిర్యాదు చేస్తే డిఆర్‌డిఎ అధికారులు గ్రామంలో బహిరంగ విచారణ జరపడంతో మండల వ్యాప్తంగా భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఫిర్యాదును డిఆర్‌డిఎ అధికారులు ఎందుకంత ప్రత్యేకంగా తీసుకున్నారని ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు ఉద్యశపూర్వకంగా ఓపెన్ ఫోరం పిటినట్లు చర్చ జరుగుతుంది.జిల్లా కలక్టర్ గ్రీవెన్స్ సెల్ లో పిర్యాదు చేశారు. విచారణ జరుపడానికి వచ్చిన ఎఒ డిఆర్డిఒ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఐబీఏబీమ్ రవీందర్ తో పాటు పలువురు అధికారులు గొప్యంగా మహిళా సంఘాల అవినీతి ఆరోపణల విచారణ జరుపకుండా బహిరంగంగా నడి కూడలిలో విచారణ జరిపారు. ఈ విచారణ కు స్థానిక సర్పంచ్ కుమారుడు అధికారులతో కూర్చోవడం రాజకీయ వత్తిడితోనే బహిరంగ చర్చ పిటినట్లు స్పష్టంగా అర్థ మవుతుందని బహాటంగా చర్చించుకొంటు న్నారు. మేమోలు జరిచేసిన వారిపై కూడా బాహిరంగ చర్చ పెడుతారా అనిపలువురు ప్రశ్నిసున్నారు.

అభివృద్ధిపై దృష్టి పెట్టాలి : దాస్యం వినయ భాస్కర్

ప్రజాపక్షం/కాజీపేట : దాదాపు మూడు నాలుగు దశాబ్దాలుగా వైఎస్సార్ నగర్లో పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు. అక్రమంగా వారి గుడిసెలు తొలగించడం కాంగ్రెస్ ప్రభుత్వ నియంతత్వానికి నిదర్శనం అని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఆదివారం కాజీపేటలోని వైయస్సార్ నగర్ లో పర్యటించిన అనంతరం వినయ్ భాస్కర్ మీడియాతో మాట్లాడుతూ.. నాలుగు దశాబ్దాలుగా ప్రజలు ఇక్కడ గుడిసెలు వేసుకునే నివసిస్తున్నారు. దేవాలయాలు, ప్రజలకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన రోడ్లు, విద్యుత్ దీపాలు మూలిక సదుపాయాలు అన్నీ ఉన్నాయని అన్నారు. ఇక్కడే రైల్వే రిటైర్డ్ అధికారుల కోసం కార్యాలయం కట్టాము. కడియం వెన్నుపోటు పొడిచి



పార్టీలు మారుతున్నారని, నాడు వైఎస్ఆర్ నగర్ గుడిసెల వాసులకు అండగా ఉంటా అన్నాడు. నేడు మాట మారుస్తున్నాడని, నాయిని రాజేందర్ రెడ్డి వైఎస్ఆర్ నగర్ గుడిసెల వాసుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నాడన్నారు. ఏ ఒక్క గుడిసెవాసి కూడా భయపడకండి మీ పక్షాన మేము పోరాడుతాం అన్నారు. అధికారులు ఎవరి అండ చూసుకొని చిల్లర చేష్టలు చేస్తున్నారో వారికి మా ప్రభుత్వం రాగానే సరైన పద్ధతి లో సమాధానం ఉంటుంది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ మాజీ సభ్యుడు నార్లగిరి రమేష్, మాజీ కార్పొరేటర్లు సంకు నర్సింగ రావు, సోదా కిరణ్, తండమల్ల వేణు, డివిజన్ అధ్యక్షుడు పాల దుగుల శివకుమార్, రంజిత్, ఆర్టిఏ మాజీ మెంబర్ కాటాపూర్ రాజు, సీనియర్ నాయకులు సుంచు కృష్ణ, మర్యాల కృష్ణ, నయీంజుబేర్, అఫ్జల్, యాదగిరి, రఘు, ప్రభాకర్, ఎస్‌కె మహమూద్, రాబర్ట్, బాచి, బరిగెల వినయ్, శ్రీను, లీగల్ సెల్ బాధ్యులు నాయిని రవి తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్ఐకు సిపిఐ నాయకుల ఘన సన్మానం

ప్రజాపక్షం/ వాజేడు:పేరూరు పోలీసు స్టేషన్‌లో నూతనంగా విధుల్లో చేరిన ఎస్సై అశోక్ ను సిపిఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున రావు ఆధ్వర్యంలో ఎస్ఐఅశోక్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి గార రాంబాబు, రాష్ట్ర ఓడ బలిజ ఉపాధ్యక్షులు గగ్గూరి రమణయ్య, కొప్పుల శ్రీను, గగ్గూరి ప్రసాద్ పాల్గొన్నారు.

కౌశెట్టివాయిలో బిటి రోడ్డు పనుల ప్రారంభం

ప్రజపక్షం/తాడ్వాయి: రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఆదేశాలు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల ఆశోక్ సూచనల మేరకు తాడ్వాయి మండలం , అంకంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కౌశెట్టి వాయి గ్రామానికి నూతన బిటి రోడ్డు నిర్మాణ పనులు ఆదివారం లాంఛనంగా ప్రారంభమయ్యాయి. ప్రధాన బిటి రోడ్డు నుంచి గ్రామం వరకు రూపుదిద్దుకోనున్న1.735 కిలోమీటర్ల ఈ రహదారి నిర్మాణ పనులకు అంకంపల్లి సర్పంచ్ ఇర్ప వెంకటేశ్వర్లు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంకిడి నరసింహ స్వామి,మండల సహాయ కార్యదర్శి మంకిడి సమ్మయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వట్టం విజయకాంత్, గ్రామ కమిటీ అధ్యక్షుడు మంకిడి చిన్నబాబు, వార్డు సభ్యులు మంకిడి సుమలత, మంకిడి జయ నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు మంకిడి నర్సయ్య, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

ప్రజాపక్షం/తాడ్వాయి: మేడారం గ్రామపంచాయతీ పరిధిలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన పసునూరి లక్ష్మి భాస్కర్ రెడ్డి (ఉపాధ్యాయుడు) దంపతుల ద్వితీయ కుమారుడు ఆదర్శ్ రెడ్డి వివాహ వేడుక మేడారం హరిత హోటల్‌లో ఘనంగా జరగగా ఈ వేడుకకు కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడారం సర్పంచ్ పీరీల భారతివెంకన్న, తాడ్వాయి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇప్ప నాగేశ్వరరావు, వార్డు సభ్యుడు సిద్దబోయిన జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

హరిత హోటల్ ఎదుట ఎఐటియుసి జెండా ఆవిష్కరణ

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : ఎఐటియుసి 107వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హనుమకొండ హరిత హోటల్ ముందు శ్యాంసుందర్ అధ్యక్షతన టి.అజయ్ కుమార్ చేతుల మీదుగాఎ ఐటియుసిజెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ



కార్యక్రమానికి ఎఐటియుసిహనుమకొండ జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి యాదవ్, ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ భారత కార్మిక ఉద్యమ చరిత్రలో ఎఐటియు సికి ఎంతో విశిష్టమైన స్థానం ఉందని పేర్కొన్నారు. భారత జాతీయ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎఐటియుసి కీలక పాత్ర పోషించిందని, కార్మికుల హక్కులు, గౌరవప్రదమైన వేతనాలు, పని గంటల నియంత్రణ, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కోసం అనేక పోరాటాలు నిర్వహించిందని వివరించారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగ ఉద్యోగులతో పాటు అసంఘటిత రంగ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, హమాలీలు, ఆటో కార్మికులు, ఇతర శ్రామిక వర్గాల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ వస్తోందని అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు, పెన్షన్, ఇఎస్ఐ,పిఎఫ్ వంటి సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలని, కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ఆయన కోరారు. కార్మికుల ఐక్యతే హక్కుల సాధనకు ప్రధాన ఆయుధమని, ఎఐటియుసి స్థాపించిన ఆశయాలను కొనసాగిస్తూ కార్మికులందరూ ఐక్యంగా ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఎఐటియుసి నాయకులు అశోక్ స్టాలిన్, బత్తిని సదానందం,గుంటిరాజేందర్,శ్యాంసుందర్,ఆలకుంట యాకయ్య, ఆలకుంట మల్లయ్య, నోముల కిషోర్, శ్రీకాంత్, కావ్య శ్రీ , సరిత,తదితర కార్మికులు పాల్గొన్నారు.

రాష్ట్రయ గోర్ సేన మండల అధ్యక్షుడిగా భూక్య వీరు

జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయక్

ప్రజాపక్షం/గూడూరు; మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో రాష్ట్రయ గోర్ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నూతన మండల పట్టణ కమిటిలను ప్రకటించారు.ఈ సందర్భంగా గూడూరు మండల అధ్యక్షుడిగా భూక్య వీరు నాయక్‌ను నియమించారు.మండల ప్రధాన కార్యదర్శిగా నవీన్ నాయక్ గూడూరు పట్టణ ప్రధాన కార్యదర్శిగా ధరావత్ విజయ్ నాయక్‌లను నియమించారు.జిల్లా అధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ సద్గురు సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో నడుస్తూ గోర్ బంజారా సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు. . యువతీ యువకులు విద్య ఉద్యోగ రంగాల్లో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గిరిజనులపై జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా ఐక్యంగా నిలబడి హక్కుల సాధనకు కృషి చేయా



లన్నారు. వరంగల్ జిల్లా అధ్యక్షుడు సపావత్ మహేందర్ నాయక్ మాట్లాడుతూ సమాజ ఐక్యత విద్యాభివృద్ధి సంస్కృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. నూతన కమిటీ సభ్యులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ రాష్ట్రయ గోర్ సేన బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య రవిసింగ్ రాథోడ్ సబావట్ అమృ నాయక్ బానోత్ మంగీలాల్ నాయక్ రాములు తండా సర్పంచ్ బాదావత్ రమేష్ నాయక్ తో పాటుగోర్‌బంజారాయువకులుమహిళలు పాల్గొన్నారు.

'వన్ నేషన్..వన్ ఎలక్షన్'పై యువతకు వక్తృత్వ పోటీలు

ప్రజాపక్షం/ములుగు: యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందిదంతో పాటు ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఏటూరునాగారంలోని టిఎస్‌డబ్ల్యూఆర్‌డిసి కళాశాలలో వక్తృత్వ పోటీలు నిర్వహించారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మేరా యువ భారత్ సంస్థ చేపట్టిన వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌లో భాగంగా శనివారం వన్ నేషన్..వన్ ఎలక్షన్ అంశంపై విద్యార్థులు, యువతకు పోటీలు నిర్వహించారు. వరంగల్ జిల్లా యువజన అధికారి భూక్య సంజీవ్ ఆదేశాల మేరకు జరిగిన కార్యక్రమానికి మేరా యువ భారత్ సూపరింటిండెంట్ బానోతు దేవిలాల్, డిసిఒ రాజునాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ విలువలు, ఎన్నికల ప్రక్రియ, ప్రజల భాగస్వామ్యంపై అవగాహన పెంపొదించుకోవాలని సూచించారు. విద్యార్థి దశ నుండే సామాజిక, ప్రజాస్వామ్య అంశాలపై అవగాహన కలిగి ఉండడం బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి దోహదపడుతుందన్నారు. వక్తృత్వ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలను, విశ్లేషణలను వెల్లడించారు. న్యాయ నిర్ణేతలుగా డాక్టర్ శంకర్ నాయక్, డాక్టర్ రాజేందర్ నాయక్, డాక్టర్ సంధ్య, డాక్టర్ లక్ష్మీ నారాయణ, డాక్టర్ రాధిక వ్యవహరించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రమీల, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రాధిక, అధ్యాపకులు పాల్గొని విద్యార్థులు ప్రోత్సహించారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

ప్రజాపక్షం/లింగాలఘణపురం: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థి అధిక మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ చౌదర పల్లి శేఖర్ అన్నారు. మండలం లోని కళ్లెం గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై శేఖర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు సమష్టిగా కృషి చేయాలని పట్టభద్రుల ఓటర్ నమోదు (ఎన్‌రోల్‌మెంట్) కార్యక్రమంలో చురుకుగా పాల్గొని గ్రామంలో అత్యధిక సంఖ్యలో ఓటర్ నమోదు జరిగేలా కృషి చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండ శోభ చంద్రమౌళి, గ్రామ శాఖ అధ్యక్షులు మబ్బు కన్నయ్య, క్లస్టర్ ఇన్‌చార్జిలు ఏదునూరి వీరన్న, ఉపేందర్, బస్వా గాని బాల మల్లేష్, పర్ల రాజు, కళ్లెం ఇంచార్జ్ మబ్బు కరుణాకర్, వార్డ్ మెంబర్స్ మబ్బు రమేష్, నాకీర్త కర్ణాకర్, నాయకులు మబ్బు ఆనందం, జిల్లెల్ల పాపిరెడ్డి, సత్యం, నాకింత సిద్దులు, బండ కుమార్, రాంబాబు, జిల్లెల శ్రీనివాస్ రెడ్డి, మబ్బు అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదులో పాలకుర్తి ప్రథమ స్థానంలో నిలవాలి: ఝాన్సిరెడ్డి

ప్రజాపక్షం/దేవరుప్పుల: రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలోఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని టిపిసిసి ఉపాధ్యక్షురాలు, పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నవంబర్ 5వ తేదీలోగా అర్హులైన ఓటర్లుగా నమోదు చేయించాలని సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పాలకుర్తి నియోజకవర్గం ఓటరు నమోదు ప్రక్రియలో ప్రథమ స్థానంలో నిలిచేలా పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేయాలని కోరారు.

ఇందిరాగాంధీ సమాధి వద్ద దావెర అనిల్ నివాళులు

ప్రజాపక్షం/దేవరుప్పుల: ఢిల్లీలో ఉన్న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ సమాధి శక్తిస్థల్‌ను మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు దావెర అనిల్ కుమార్ సందర్శించి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, టిపిసిసిఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు లకావత్ ధస్వంతి లక్ష్మి నారాయణ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి వెంట నాయకులు నాగరాజు, చంద్రశేఖర్, ఉమేష్, శ్రీకాంత్, తరుణ్, తదితరులున్నారు.

బచ్చన్నపేటలోనే బిసి గురుకులాల శాశ్వత భవనాలు నిర్మించాలి

ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండలానికి 2018లో మంజూరైన బిసి గురుకుల పాఠశాలలకు శాశ్వత భవనాలు నిర్మించాలని క్లీన్ ఫ్యూచర్ సొసైటీ అధ్యక్షుడు గంగరబోయిన మహేందర్ డిమాండ్ చేశారు. గురుకులాలు పక్క మండలాలలో కొనసాగుతుండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేసినట్లు పేర్కొన్నారు. భవనాల నిర్మాణానికి స్థలం గుర్తించి, నిధులు కెటాయించాలని కోరారు. శాశ్వత భవనాలు నిర్మించే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

మనస్థాపంతో యువతి ఆత్మహత్య

ప్రజాపక్షం/కొడకండ్ల: మనస్థాపానికి గురైన ఓ యువతి గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని రామవరం గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రామవరం గ్రామానికి చెందిన వోడపల్లి సోమయ్య కూతురు మానస (18) కొడకండ్లకు చెందిన చెన్న సాయి గణేష్‌తో ప్రేమలో ఉంది. వారి వెళ్లికి గణేష్ తల్లిదండ్రులు ఒప్పుకోకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన మానస గడ్డి మందుతాగడంతో జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా సీరియస్‌గా ఉండడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి తండ్రి సోమయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కుటుంబానికి ఎమ్మార్పీఎస్ ఆర్థిక సాహాయం

ప్రజాపక్షం/గూడురు : మహబూబాబాద్ జిల్లా గూడూరు మడంలంలోని అయోధ్యపు రం గ్రామానికి చెందిన బాషికాల వెంకన్న తల్లి బాషికాల ఎల్లమ్మ ఇటీవల మృతి చెందడంతో ఆమె కుటుంబ సభ్యులను ఎమ్మార్పీఎస్ గూడూరు మండల అధ్యక్షుడు మందుల ప్రవీణ్ మాదిగ పరామర్శించారు. కటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజే సి వారి కటుంబానికి అండగా నిలిచెందుకు రూ.2500 ఆర్థిక సహాయం అందజేశారు. సందర్భంగా బాధిత కటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ కష్టకాలంలో అండాగా నిలవడం సామాజిక భాధ్యత అని చాటిచెప్పా రు. కార్యక్రమంలో ఎమ్మారిఎస్ గూడూ రు మండల నాయకులు జన్ను శ్రీను మాదిగ మెరుగు యాకయ్య బాషికాల విజయ్‌కాంత్ మాదిగ మెరుగు యాకయ్య బాషికాల స్వామి మాదిగ భరత్ మాదిగ పాల్గొన్నారు.

బిజెపైఎం జిల్లా అధికార ప్రతినిధిగా సునీల్

ప్రజాపక్షం/టేకుమట్ల : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండలంలోని మండల గ్రామానికి చెందిన బిజేపైఎం ప్రజా అధికార ప్రతినిధిగా నియమించినట్లు బిజేపైఎం జిల్లా అధ్యక్షుడు ఉడుత నాగరాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సునీల్ మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి చందుపట్ల కీర్తి, బిజెపి జిల్లా అధ్యక్షుడు ఏదునూతుల నిషిధర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు దేవెట్టి గోపాల్‌లకు సునీల్ కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఎస్ఆర్ఆర్ చేయూత

ప్రజాపక్షం/రాయపర్తి : మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు భాషబోయిన సమ్మయ్య తల్లి భాషబోయిన ఐలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం బాధిత కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు లేతాకుల రంగారెడ్డి పరామర్శించారు. అనంతరం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ తరుపున ఎస్ఆర్ఆర్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పంపిన రూ.3వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు. మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు దొకుడు దేవేందర్, పార్టీ నాయకులు యాదగిరి, ఎల్లయ్య, ఎల్లయ్య, పాల్గొన్నారు.

ముగిసిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష

రెండు పరీక్షా కేంద్రాల్లో 378 మంది విద్యార్థుల హాజరు



ప్రజాపక్షం/భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి, కాటా రం రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంట ల వరకు పరీక్ష నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.లలిత, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి సామల రమేష్ తెలిపారు. భూపాలపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కాటారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. భూపాలపల్లి పరీక్షా కేంద్రంలో 223 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 208 మంది పరీక్షకు హాజరయ్యారు. కాటారం పరీక్షా కేంద్రంలో 155 మంది దరఖాస్తు చేసుకోగా 140 మంది హాజరయ్యారని తెలిపారు. రెండు కేంద్రాల్లో కలిపి మొత్తం 378 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 30 మంది గైర్హాజరయ్యారన్నారు. పరీక్షల నిర్వహణకు అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేపట్టారని, పరీక్షా కేంద్రాల్లో పోలీసు బందోబస్తుతో పాటు వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన వసతులు, విద్యుత్ సౌక ర్యం, పారిశుధ్య ఏర్పాట్లపై అధికారులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.లలిత, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి సామల రమేష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్లు లక్ష్మీ ప్రసన్న, సోమలింగం, డిపార్ట్‌మెంటల్ అధికారులు శ్రీనివాస్, సునీల్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలుగా మండల విద్యాశాఖ అధికారులు శ్రీదేవి, రఘుపతి, పరీక్షల సహాయకులు కుసుమ కృష్ణమోహన్, సిట్టింగ్ స్క్వాడ్‌లుగా రెవెన్యూ అధికారులు మొగిలి, సతీష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



ప్రజాపక్షం/భూపాలపల్లి : భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్లపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీకి నూతన కార్యాలయం అందుబాటులోకి వచ్చింది. ఆదివారం నూత నంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయాన్ని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ కా ర్యాలయం ప్రజలకు, పార్టీ శ్రేణులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. మొగుళ్లపల్లి మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు దేవునూరి నరేష్ ఆధ్వర్యంలో దేవునూరి తిరుపతి, కుమారస్వామి, వెంగళ పవన్, దేవేందర్, వంశీ, చెక్క అభినయ్, చెక్క రాము, గుడిమల్ల గంగాధర్, దండు రాకేష్, దేవునూరి హరీష్, నీరటి రాకేష్, వనం సాగర్, చెక్క రాంచరణ్, సాంబరాజ్ యాదవ్, చాట్ల అజయ్, ఏ. హరీష్, పుట్ట వెంకటేష్, దేవునూరి ప్రశాంత్ తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అదే విధంగా ములకలపల్లి గ్రామ సర్పంచ్ రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన యూత్ అధ్యక్షుడు అజయ్ కుమార్, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సంపత్, సంతు, రమేష్, రాజు కుమార్, రాహుల్ మాజీ ఎమ్మెల్యే వెంకటరమణా సమక్షంలో బిఆర్ఎస్ కండువాలు కప్పుకుని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి వారిని పార్టీలోకి ఆ హ్వానించారు. యువత పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరడం పార్టీకి మరింత బ లాన్ని చేకూరుస్తుందని పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాల్



ప్రజాపక్షం/నల్లబెల్లి : వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా కస్తూరిబా హాస్టల్‌లో విద్యార్థినుల అవసరాలకు సంబంధించిన వస్తువులను కొనుగోలు చేసేందుకు ప్రత్యేక స్టాల్‌ను ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ స్టాల్‌ను గ్రామ సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్ ప్రారంభించారు.ప్రతి నెల రెండవ శనివారం, ఆదివారం విద్యార్థినులకు అవసరమైన వస్తువులు అందుబాటులో ఉండేలా ఈ స్టాల్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థినులు తమకు కావాల్సిన వస్తువులను సులభంగా కొనుగోలు చేసుకునేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని గ్రామ సర్పంచు నాగెల్లి జ్యోతి ప్రకాశ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు జంగిలి మమత, కోశాధికారి ముత్యాల మౌనిక, భారతమాత గ్రామ సంఘం పాలకవర్గ సభ్యులు, తిరునగరి సుమాంజలి, మార్త వసంత, ఉపాధ్యక్షురాలు కొండ కరుణ, కస్తూరిబా హాస్టల్ ప్రిన్సిపాల్ సునీత, ఏపీఎం సుధాకర్, సీసీలు కొయ్యల యాకుబ్, కొలువల సాంబయ్య, వీవోఏలు, అరుణ, కొలగాని రవీందర్, విద్యార్థినులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిపై గళం వినిపించే అరుదైన అవకాశం

ప్రజాపక్షం/నెక్కొండ : గ్రామస్థాయి పాలనకు రాష్ట్ర స్థాయి గుర్తింపు లభించింది. నెక్కొండ మండలం మడిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆంగోత్ అనూష వినోద్ లోక్ నాయక్‌కు తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ రాష్ట్ర సదస్సులో ప్రసంగించే అరుదైన అవకాశం దక్కింది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అనే అంశంపై తన అనుభవాలు, గ్రామాభివృద్ధి ఆలోచనలను వివరించేందుకు పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ ఆమెను ఆహ్వానించారు. నవంబర్ 2 నుండి 4వ తేదీ వరకు హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో జరిగే సదస్సులో ఆమె పాల్గొని ప్రసంగించుకున్నారు. ఒక గ్రామ సర్పంచ్‌కు రాష్ట్ర స్థాయి వేదికపై తన గ్రామ అభివృద్ధి అనుభవాలను పంచుకునే అవకాశం రావడం మడిపల్లి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా సర్పంచ్ అనూషను పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి, జిల్లా కలక్టర్ సత్య శారద, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, నెక్కొండ ఎంపిడిఓ డాక్టర్ యాసం లావణ్య, తండా వాసులు, పాల్గొన్నారు.

శాంతినగర్ రెండవ వీధిగా నామకరణం

ప్రజాపక్షం/ఖిలా వరంగల్ : నగరంలోని 33వ డివిజన్ అండర్ రైల్వేగేట్ పరిధి శాంతినగర్‌లోని టీ టైం గల్లీ పేరును శాంతినగర్ రెండవ వీధిగా మారుస్తూ నూతన నామఫలకాన్ని ఏర్పాటు చేశారు. స్థానికుల సమక్షంలో వీధి పేరుతో బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శాంతి పరపతి సంఘం అధ్యక్షుడు సమ్మయ్య, కోశాధికారి సదానందం, కార్యవర్గ సభ్యుడు మధుసూదన్, 33వ డివిజన్ అధ్యక్షుడు కత్తెరశాల శ్రీధర్, సందీప్, ప్రదీప్, జయదేవ్, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురంలో 4న ఉచిత మెగా వైద్య శిభిరం

జనతా ట్రస్టు ఆధ్వర్యంలో ఐదవ విడత శిభిరం

ప్రజాపక్షం/ఖానాపురం : మండల ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు జనతా ట్రస్టు ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీన ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహించనున్నట్లు ట్రస్టు చైర్మన్ గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి తెలిపారు. బంధన్ హాస్పటల్స్, శంకర కంటి ఆసుపత్రి సహకారంతో పెద్ద రంగారెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఉదయం 9 నుండి 3గంటల వరకు శిభిరం కొనసాగుతుందని పేర్కొన్నారు. బంధన్ హాస్పటల్స్ వైద్య నిపుణులతో జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్స్, ఈఎన్‌టి, పల్మనాలజీ, గైనకాలజీ, దంత వైద్యం, జనరల్ సర్జరీ, చిన్న పిల్లల వైద్యం, క్రిటికల్ కేర్ తదితర విభాగాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. శంకర కంటి ఆసుపత్రి వైద్యులు ఉచితంగా కంటి పరీక్షలు చేసి అవసరమైతే వారికి మందులు, కళ్ల ద్దాలు పంపిణీ చేయనున్నారు. ఇది ఐదవ విడత శిభిరమని చైర్మన్ తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ఎల్‌నినో వైపరీత్యాన్ని అరికట్టాలి

ప్రజాపక్షం/చిట్యాల : ఎల్‌నినో వైపరీత్యాన్ని ప్రజలు కలిసికట్టుగా ఈ గడ్డు కాల పరిస్థితులను అరికట్టాలని పలు శాఖల అధికారులు సూచించారు. ఎల్‌నినో పరిస్థితుల ప్రభావం నేపథ్యంలో త్రాగునీటి సంరక్షణ నీటి వృధా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారుల సలహాల మేరకే నీటి లభ్యతను బట్టి పంటలు సాగుపై నిర్ణయం తీసుకోవాలని, వర్షపు నీటి ఆదా, ఇంకుడుగుంతలు, చెరువులు, కుంటల ద్వారా వర్షపు నీటిని జలసిరి ద్వారా నిల్వ చేసుకోవాలని, పశువులకు తగినంత త్రాగునీరు, పశు గ్రాసం పశువుల సంరక్షణ కోసం ఉంచుకోవాలని, విద్యుత్ అవసరమైన మేరకే వినియోగించుకుని పొదుపు చేయాలని, ప్రజల ఆరోగ్యం పట్ల ఎండ తీవ్రత ఉన్న సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వృద్ధులు , చిన్నపిల్ల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ ఎల్‌నినో ప్రభావం దాదాపు ఎప్పటి వరకు ఉంటుందో అందరు కలిసికట్టుగా అధిగమునించాలని పలు శాఖల అధికారులు విద్యుత్‌శాఖ ఎస్‌పి సదానందం, వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపిడిఓ సురేందర్, స్థానిక తహసీల్దారు వసంతరావులు తెలిపారు.

విద్యుత్‌ను ఆదా చేయాలి : విద్యుత్ శాఖ ఎస్‌పి సదానందం

విద్యుత్‌శాఖ ఎస్‌పి సదానందం మాట్లాడుతూ ఎల్‌నినో సందర్భంగా విద్యుత్ ఆదా చేయాలని, విద్యుత్ శాఖ సిఎండి ఆదేశాల మేరకు అవసరం ఉన్నప్పుడే వాడుకోవాలని వినియోగదారులు స్టార్టెడ్ వాడాలని దానివలన ఎనర్జీ యూనిట్ సేవ్ అవుతాయని ఒక్క యూనిట్ కరెంట్ ఆదా చేస్తే మరొక యూనిట్ జనరేట్ చేసినట్లేనని తెలిపారు. లోవోల్టేజి కరెంట్‌కు రైతులు మోటార్లకు స్టార్టెడ్ పైపులు, మోటార్లు వాడాలని అప్పుడే కరెంట్ ఆదా అవుతుందని, కరెంట్ సమస్యయ రాకుండా బ్రేక్ డౌన్ టీంతో నివారణ చర్యలు చేపడతాం. కరెంట్ సమ్మర్ యాక్షన్ ప్లాన్, ఎల్‌నినో ప్లాన్ చేపట్టి కెపాసిటర్లు ఏర్పాటు చేస్తాం. గ్రామాలలో స్తంభాలకు వీధి దీపాలు నిరంతరం వెలగకుండా సర్పంచ్‌లు సాయంత్రం 6గంటల నుండి ఉదయం 6గంటల వరకు టైమర్లు లేక స్విచ్‌లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు ఉండదని ప్రజలు ధైర్యంగా ఉండాలని తెలిపారు.

ఇంకుడుగుంతలను తవ్వుకొని భూగర్భ జలాలను పెంచుకోవాలి : ఇన్‌చార్జి ఎంపిడిఓ సురేందర్

చిట్యాల ఇన్‌చార్జి ఎంపిడిఓ సురేందర్ మాట్లాడుతూ మండలంలోని గ్రామాల ప్రజలు ఎల్‌నినో ప్రభావం నుండి బయటపడే మార్గాన్ని చూడాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలోనూ ప్రతి ఇంటికి ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకోవాలని మిషన్ భగీరథ నీళ్లకు నల్లాలను ఏర్పాటు చేసుకొని నీటిని ఆదా చేయాలని తెలిపారు. ట్యాంకర్ల ద్వారా గాని మోటర్ల ద్వారా గాని సరఫరా చేసే విధంగా చర్యలు చేపడతామని జిపి కార్యదర్శులకు, సర్పంచ్‌లకు ఇప్పటికే సూచనలు చేస్తున్నామని తెలిపారు.

ఆరుతడి పంటలను సాగు చేయాలి : ఏవో శ్రీనివాస్‌రెడ్డి

మండల వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎల్‌నినో ప్రభావంతో ముమ్ముందు చాలా ఇబ్బందిగా మారనుందన్నారు. త్రాగునీరు లేని పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉంటుందని ఈ కరువు కాటకాల నుండి బయటపడే మార్గాలు చూడాలని రైతులు యాసంగిలో వరి, మొక్కజొన్న వేయకూడదని షాపుల యజమానులకు సీడ్ సరఫరా చేయరాదని ఇప్పటికే ఆదేశాలు జారీ చేయమని తెలిపారు. రైతులు మా బావులలో బోర్లలో నీరు ఎక్కువగా ఉన్నదని వరి, మొక్కజొన్న పంటలు వేయకుండా ఆరుతడి పంటల వైపు వెళ్ళాలని రైతులకు సూచించారు. పరిస్థితుల ప్రభావం వలన అవగాహన కోసం జిల్లా సమాచార శాఖ ఆధ్వర్యంలో కళాజాత బృందాలు అవగాహన చేపట్టనున్నట్లు తెలిపారు.

ఎల్‌నినో పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : తహసీల్దారు వసంతరావు

తహసీల్దారు తూకుంట్ల వసంతరావు మాట్లాడుతూ చిట్యాల మండల ప్రజలు ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా రాబోయే రోజుల్లో పెను మార్పులతో ఉష్ణోగ్రతలు పెరగడం వర్షపాతంలో హెచ్చుతగ్గులు నీటి వనరులపై ఒత్తిడి పెరిగే అవకాశాలు లేకపోలేదన్నారు. విద్యుత్, గ్రామ పంచాయతీ, వ్యవసాయ, ఇరిగేషన్ గ్రామీణ నీటి సరఫరా తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నీటి లభ్యత తాగునీరు సరఫరా పశుగ్రాసం తదితర అంశాలను పర్యవేక్షించాలని ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా అధికారుల సూచనలు పాటిస్తూ నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాలని తహసీల్దారు మండల ప్రజలను కోరారు.

తెలంగాణ ఉద్యోగుల సమస్యలు త్వరలో పరిష్కారం



ప్రజాపక్షం/ సిద్దిపేట : తెలంగాణ ఉద్యోగులకు త్వరలో పిఆర్సి అందిస్తామని.. 317 ఉద్యోగులకు సైతం న్యాయం చేస్తామని రాష్ట్ర టిఎన్జిఓ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ అన్నారు. ఉద్యోగ సమస్యలను త్వరలో పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సభ్యులు సంఘం అభివృద్ధికోసం కలసి కట్టుగా కృషిచేయాలని మారం జగదీశ్వర్ సూచించారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ సిద్దిపేట జిల్లా ఎన్నికలుఇ పబ్లిక్ సర్వెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సిద్దిపేట నందు టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు ఎంప్లాయిస్ జేపీసీ చైర్మన్ శ్రీ మారం జగదీశ్వర్ సమక్షంలో రాష్ట్ర సహాధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు గారు ఎన్నికల అధికారిగా నిర్వహించడం జరిగింది. టీఎన్జీవో సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా గ్యాదరీ పరమేశ్వర్ కార్యదర్శిగా కోమండ్ల విక్రం రెడ్డి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర టిఎన్జీవో అధ్యక్షుడు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగులు సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని సంఘం ఏది చేసినా ఆలోచించి నిర్ణయం తీసుకుంతుందన్నారు. సంఘం కోసం మీరు పని చేస్తే సంఘం మీకోసం పనిచేస్తుందని సంఘంలో పెద్ద ఎత్తున సభ్యత్వం చేయాలని ఏది ఏమైనా అతి త్వరలో అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. నూతనంగా సిద్దిపేట జిల్లా టిఎన్జీవోస్ అధ్యక్షులు గా ఎన్నికైన గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కోమండ్ల విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ మా మీద నమ్మకం ఉంచి మమ్మల్ని ఎన్నుకున్నందుకు మా జిల్లా ఉద్యోగులకు, మమ్ములను ఆశీర్వదించడానికి వచ్చిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీమారం జగదీశ్వర్ ,ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్, ఎన్నికల అధికారిగా నిర్వహించిన కస్తూరి వెంకటేశ్వర్లు కు హృదయ పూర్వక ధన్యవాదములు సిద్దిపేట జిల్లా కార్యవర్గం సభ్యులకుశుభాకాంక్షలు జిల్లా ఉద్యోగులకు,మహిళా ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు. మీరు మాపై పెట్టిన నమ్మకాన్ని మమ్ము చేయమని ప్రతి ఒక్క ఉద్యోగులకు కచ్చితంగా న్యాయం చేసే విధంగా పనిచేస్తామన్నారు. పని చేస్తేనే పదవులు వస్తాయని పనిచేయకపోతే పదవులు రావు అనడానికి సిద్దిపేట జిల్లా ఎన్నికలే నిదర్శనం అన్నారు. రాబోయే కాలంలో సిద్దిపేట జిల్లాను ఒక ఆదర్శంగా జిల్లాగా తీర్చిదిద్దుతుటకు టీఎన్జీవో సంఘాన్ని కూడా ఆదర్శవంతమైన సంఘముగా తీర్చిదిద్దుతామని తెలియజేశారు రాబోయే రోజులలో రాష్ట్ర నాయకత్వం ఏ నిర్ణయం తీసుకున్న దాని కట్టుబడి ఉంటామని రాష్ట్ర సంఘం ఏ పిలుపు ఇచ్చిన దానిని విజయవంతం చేయడానికి అహర్నిశలు పనిచేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నూతనంగా సిద్దిపేట జిల్లా సహాధ్యక్షులుగా ఎన్నికైన నిమ్మ సురేందర్ రెడ్డి, కోశాధికారిగా బక్క లింగం,అలాగే కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి,వారి కార్యదర్శి సంఘం లక్ష్మణరావు, రాష్ట్ర నాయకులు హరి మహేందర్ సింగ్,నాలుగో తరగతి ఉద్యోగుల కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రామస్వామి పాల్గొని నూతనంగా ఎన్నికైన సిద్దిపేట జిల్లా కార్యవర్గాన్ని రాష్ట్ర నాయకత్వం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

వైభవంగా లక్ష్మీనరసింహ స్వామి కల్యాణం



ప్రజాపక్షం/జఫర్‌గడ్ : జఫర్ గడ్ మండల కేంద్రం లోని వేల్పుగొండ లక్ష్మి నరసింహ స్వామి గుట్ట సన్నిధిలోగల సీతారామచంద్రస్వామి ఆలయంలో పుష్కర బ్రహ్మోత్సవాలను పురస్కరించని రెండవ రోజు లక్ష్మినరసింహస్వామి కల్యాణం కనుల పండుగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణాన్ని పురస్కరించును ఇట్టి కార్యక్రమంలో దాదాపు 40 మంది దంపతులు కళ్యాణంలో పాల్గొన్నారు. పేద పండితుల మంత్రోత్సల మధ్య కల్యాణాన్ని నిర్వహించారు ఉదయం సుప్రభాత సేవ ప్రబోధ కి నిత్య ఆసములు అనంతరం లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. అదే విధంగా సాయంత్రం లక్ష్మి నరసింహ స్వామి రామాలయం నుండి పురవీధుల గుండా గాంధీ సెంటర్ వరకు పల్లకి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అయితే కార్యక్రమం తులసించేందుకు వివిధ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు శ్రీనివాసచార్యులు, కృష్ణమాచార్యులు, వెంకన్నచార్యులు పాల్గొన్నారు.

అంతా నా ఇష్టం...

సెక్యూరిటీ గార్డ్ సూపర్వైజర్ నేనే

ప్రజాపక్షం/లింగాలఘణపురం : అంతా నా ఇష్టం ఎవరైనా నేను చెప్పినట్లు వినవలసిందే అని వీర వీరాంగం తొక్కుతున్న సెక్యూరిటీ గార్డ్ అని కొందరు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళ్లి తే హైదరాబాదులోని ఉప్పల్ లోని మారుతి సుజుకి హెరీనా (జయభేరి ఆటోమోటివ్స్) ప్రైవేట్ కంపెనీలో రాజు అనే వ్యక్తి సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తూ, కంపెనీలో పని చేస్తున్న సెక్యూరిటీ గార్డులను డ్రైవర్లను సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ లను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని కంపెనీలో పని చేస్తున్న ప్రైవేటు ఉద్యోగులు తెలిపారు. నిత్యం సమయపాలన పాటించకుండా డ్యూటీకి రావడం, డ్యూటీ కి రాగానే సెక్యూరిటీ క్యాబిన్లో కూర్చొని తోటి గార్డులతో పని చేయడం, క్యాబిన్లో కూర్చొని సర్వీస్ కొచ్చిన కార్లను చెక్ చేయకుండా చూడడం, ఉదయం డెమో కార్ల రీడింగ్ రికార్డు బుక్ లో రాయకుండా డ్రైవర్లతో రాపియ్యడం, పిడిఐ నుండి వచ్చే కొత్తకారులను చెక్ చేయకుండా పంపడం, డ్రైవర్లు అన్న బండి చెక్ అన్నా బండి చెక్ చేయవా అంటే, మీరు కారు యొక్క తాళాలు నా క్యాబిన్ కు వచ్చి రాపిచ్చుకోవాలని వారిని ప్రయవాంతులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు. నేను షోరూమ్ ఏర్పడినప్పటి నుండి ఈ షో రూమ్ లో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్నానని జనరల్ మేనేజర్ భాష అండా దండలతో ఎవరికి భయపడకుండా ఈ పనులు చేస్తున్నాడని వారు అన్నారు. ఇప్పటికైనా యజమాన్యం పట్టించుకోని అతనిపై చర్యలు తీసుకొని కంపెనీకి చెడు పేరు రాకుండా యజమానాన్ని కంపెనీలో పని చేస్తున్న ప్రైవేటు ఉద్యోగులు కోరుతున్నారు. ఇలాంటి వ్యక్తులు ఇలా వివరిస్తే చుట్టుపక్కల ఉన్న బ్రాంచీల సెక్యూరిటీ గార్డులు కూడా ఇలా వ్యవహరిస్తారని వారు కోరుతున్నారు. ఇట్టి సమస్యను పరిష్కరించేందుకు ఎండి సీఈవో బాధ్యత తీసుకోవాలని వారికి విజ్ఞప్తి చేశారు.

ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు మన బాధ్యత

ప్రజాస్వామ్య బలోపేతానికి మన వంతు కృషి



ప్రజాపక్షం/ నర్సంపేట : ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు మన బాధ్యత, ప్రజాస్వామ్య బలోపేతానికి మన వంతు కృషి చేయాలని ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జీలు గోనె యువరాజు, రాయిడి దృశ్యంత్‌రెడ్డి అన్నారు. నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా నర్సంపేట మున్సిపాలిటీ 9వ వార్డు నెహ్రూ నగర్‌లో ఇంటింటికి వెళ్లి అర్హులైన పట్టభద్రులను కలిసి ఓటరు నమోదుపై అవగాహన కల్పిస్తూ నమోదు ప్రక్రియను చేపట్టడం జరిగిందన్నారు. ఈ నాయకులు నాడెం నాగేశ్వర్, బండారి సంతోష్, బత్తిని వంశీ, సత్తు అశోక్, గోవర్ధన్, కమల్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దేశ్వరాలయంలో కార్తీక మాస ప్రత్యేక అభిషేకాలు



ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండలంలోని కొడవటూర్ గ్రామంలో కొలువుదీరిన స్వయంభూ శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా నవంబర్ 9 నుండి డిసెంబర్ 8 వరకు కార్తీక మాస ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో చిందం వంశీ తెలిపారు. అభిషేకంలో పాల్గొనేందుకు రూ.500, నెలరోజుల పాటు ప్రతి రోజు అభిషేకం చేయించుకునేందుకు రూ.1011 రుసుముగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. భక్తులు రుసుము చెల్లించి రసీదులు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వెంకట రెడ్డి, లక్ష్మి కాంత్ రెడ్డి, శ్రీనివాస్, భాను ప్రకాష్ రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఓటు చోరీకి నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



ప్రజాపక్షం/ నర్సంపేట : ప్రజాస్వామ్య పరిరక్షణ, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత అనే ప్రధాన డిమాండ్లతో ఏఐసిసి (అఖిల భారత కాంగ్రెస్ కమిటి) పిలుపు మేరకు ఢిల్లీలో నిర్వహించిన ఓటు చోరీ నిరసన కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఎంపి బలరాం నాయక్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నర్సంపేట నుండి వచ్చిన 150 మంది కాంగ్రెస్ నాయకుల బృందంతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం చేతుల్లో కేంద్ర ఎన్నికల కమిషన్ కీలుబొమ్మ గా మారిందన్నారు. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

రామాయంపేటలో కెటిఆర్‌కు ఘనస్వాగతం



ప్రజాపక్షం/రామాయంపేట: బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుకు రామాయంపేటలో బిఆర్ఎస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న రైతు గర్జన సభకు ఆదివారం ఆయన రామాయంపేట మీదుగా వెళ్తున్న విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అధ్వర్యంలో కేటిఆర్‌కు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన రామాయంపేట బైపాస్ వద్దకు చేరుకోగానే మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకగా కార్యకర్తలు పూలవర్షం కురిపించారు. కేటిఆర్‌ను చూసిన అభిమానులు సిఎం, సిఎం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కేటిఆర్‌కు పద్మాదేవేందర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ పల్లె జితెందర్‌గౌడ్, మజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ పుట్టి విజయలక్ష్మీ యాదగిరి, సొసైటీ చైర్మెన్ బాదె చంద్రం, చౌదరి సుప్రభాత్‌రావు, పూలమాలలు వేసి సత్కరించారు. మైనార్టీ నాయకులు హైమద్ దట్టి కట్టగా యాదవ సంఘం నాయకులు బసన్న పల్లి రాజుయాదవ్ గొంగడితో సన్మానించారు. అనంతరం ఆయన అక్కడి నుండి ఆదిలాబాద్ పర్యటనకు బయలుదేరారు. కేటిఆర్ రాకతో ఆద్యా హోటల్ ప్రాంగణం మొత్తం గులాబిమయం అయింది. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు చౌదరి చరితి, మద్దెల మాదవి రమేష్, మాజీ సర్పంచు పొతూరి ప్రభావతి, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ గంగా నరేందర్, మాజీ సర్పంచు పూలపల్లి యాదగిరి యాదవ్, ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు బాబునాయక్, దేవుని రవితో పాటు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/రామాయంపేట: మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు జన్మదిన వేడుకలను ఆదివారం రామాయంపేటలో ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు బండారి మహేందర్‌రెడ్డి అధ్వర్యంలో మహాంకాళి దేవాలయంలో పూజలు చేసిన అనంతరం కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా మహేందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ సరాపు యాదగిరి, కౌన్సిలర్లు దేవుని రంజిత్, గుగులోతు రవి, వెంకుగారి సంజీవరెడ్డి, సర్పంచులు తార్యానాయక్, మానెగల్ల రామకిష్టయ్య, కాంగ్రేస్ పార్టీ నాయకులు చింతల స్వామి, మల్లన్నగారి నాగులు మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు ఆయురారోగ్యాగలతో నిండునూరేళ్లు జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. రోహిత్‌రావు మరిన్ని పదవులు చేపట్టి ప్రజాసేవలో బాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. డిల్లీ పర్యటనలో ఉన్న మున్సిపల్ కౌన్సిలర్లు గజవాడ నాగరాజు అధ్వర్యంలో కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఆర్.వెంకటాపూర్‌లో సర్పంచు వెంకుగారి ఉమా సంజీవరెడ్డి అధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

సీజనల్ వ్యాధుల నివారణకు అర్బన్ మలేరియా సిబ్బంది ప్రత్యేక డ్రైవ్

11వ డివిజన్‌లో పారిశుధ్య పనులు..దోమల నివారణకు మందుల పిచికారీ

ప్రజాపక్షం/ఖిలా వరంగల్: సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా వరంగల్ నగరపాలక సంస్థ అర్బన్ మలేరియా విభాగం సిబ్బంది ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని 11వ డివిజన్ పరిధిలో కాపువాడ, మున్నూరు కాపువాడ, రంగంపేట, భద్రకాళి ఆలయ పరిసరాలు, పోతననగర్, రాజీవ్‌కాలనీ, కివిస్ హైస్కూల్, నటరాజ్ టాకీస్, ముదిరాజ్ వాడ ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా కాలువల్లో దోమల నివారణ మందు పిచికారీ చేయడంతో పాటు సాయంత్రం వేళల్లో దోమల పొగమందు చల్లారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అధికారులు సూచించారు. దోమల వృద్ధికి కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి యాంటీ లార్వా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బయాలజిస్ట్ రజిని, హెల్త్ ఇన్స్‌స్పెక్టర్ మధుకర్, హెల్త్ అసిస్టెంట్ పాశం రవి, మలేరియా సిబ్బంది పవన్, మహేష్, శివ, శ్రీకాంత్, గోతం ధర్మారావు, సాంబయ్య, రాజేందర్, శ్రీనివాస్, రామ్మూర్తి, ప్రభాకర్, నరేష్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్టాపన



ప్రజాపక్షం/ రేగోడు: మండల కేంద్రంలోని నోబెల్ యూత్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల గేటు వద్ద స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్టాపన చేశారు అనంతరం నోబెల్ యూత్ సభ్యులు మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్టాపనకి ప్రతి ఒక్కరు సహకరించినందుకు కృతజ్ఞతలు అని అన్నారు ఈ కార్యక్రమంలో రేగోడు గ్రామ పెద్దలు కాంగ్రెస్ నాయకులు టిఆర్ఎస్ నాయకులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

పుట్టిన ఆడబిడ్డలకు మహాలక్ష్మి కానుక



ప్రజాపక్షం/శివ్వంపేట: మండలంలోని పిల్లుట్ల గ్రామంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల హామీల్లో భాగంగా హంసాన్‌పల్లి చంద్రశేఖర్‌రెడ్డి గ్రామంలో జన్మించిన ప్రతీ ఆడ బిడ్డకు రూ. 2500 నగదు మహాలక్ష్మి కానుకగా అందించారు. గ్రామానికి చెందిన జింక నాగరాణికి, చింత గాయత్రికి, మొనెగారి భవాని, చింత నిరీక్షణల కుటుంబాలకు రూ. 2500 చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుర్ర మురళీగౌడ్, గ్రామకమిటి అధ్యక్షులు రాఘవరెడ్డి, వార్డు సభ్యులు పిల్లి మధు, సాలె శంకర్, హంసానిపల్లి దినేష్ రెడ్డి, బుర్ర సత్యం, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బుర్ర ఆంజనేయులుగౌడ్, ఆలయ కమిటి ఛైర్మన్ ఆంజనేయులు, పెద్దపులి సతీష్, పిల్లి సుధాకర్, గుల్లయ వేణు, బుర్ర వినయ్‌గౌడ్, కమ్మరి వినయ్, కర్రె భాను, పిల్లి ప్రవీణ్, చింత శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

సేవా సంఘ్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

ప్రజాపక్షం/జఫర్‌గడ్ : జఫర్‌గడ్ లో బొందిలి (రాజ్‌పుత్) సేవా సంఘ్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు సుందర్ సింగ్, కోశాధికారి శ్రీహర్ సింగ్, గౌరవ అధ్యక్షులు చంద్ర కిషోర్ సింగ్, దేవాదాయ అధ్యక్షుడు రంజిత్ సింగ్, వివేక్ సింగ్, హరి సింగ్, బన్సీ సింగ్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున భక్తులు, స్థానికులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.

వనదుర్గమ్మను దర్శించి తరించిన భక్తజనం



ప్రజాపక్షం/పాపన్నపేట : దేశంలోనే రెండో వనదుర్గామాత ఆలయంగా.. జన మేజయుని సర్పయాగస్థలిగా వినతికెక్కిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గామాత క్షేత్రం ఆదివారం భక్తులతో జనసంద్రమైంది. వారాంతపు సెలవు రోజు కావడంతో ఏడుపాయలకు భక్తులు పోటెత్తారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఆలయ అర్చకులు వేకువజామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు వనదుర్గమ్మ దర్శనం కల్పించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు, జంట నగరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మ దర్శనానికి తరలివచ్చారు. చెక్ డ్యామ్, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నదీ పాయలో పుణ్యస్నానాలు ఆచరించి వనదుర్గాదేవి దర్శనానికి బారులు తీరారు. అమ్మ దర్శనంతో భక్తులు తన్మయత్వం చెందారు. పలువురు భక్తులు అమ్మవారికి దవ్వు చప్పుల్ల మధ్య బోనాలు, ఓడి బియ్యం సమర్పించారు. మరికొందరు భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ధ్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హోరెత్తింది. వనదుర్గమ్మా.. దీవించమ్మా.. అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాట్లు చేశారు.

క్షమితనుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కిరణ్ కుమార్



ప్రజాపక్షం/మనోహరాబాద్ : తెలంగాణ రాష్ట్ర బీజేపీ నాయకురాలు ఈటెల క్షమిత జన్మదినం సందర్భంగా మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామానికి చెందిన మెదక్ జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్ యాదవ్ ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం నిర్వహించిన ఈ మర్యాదపూర్వక భేటీలో ఆమెకు శాలువా కప్పి సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, ఈటెల క్షమిత ప్రజాసేవలో మరింత చురుకుగా ముందుకు సాగాలని, రాజకీయ రంగంలో ఉన్నత పదవులు చేపట్టి మరింత గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. భగవంతుడు ఆమెకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని, నిండు నూరేళ్లు ఆనందంగా జీవించాలని కోరుకున్నారు. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఆమె చేపట్టే ప్రతి ప్రయత్నం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ మరోసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక బీజేపీ నాయకులు పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

పాపన్నపేటలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/పాపన్నపేట : మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ జన్మదిన వేడుకలు పాపన్నపేటలోని చౌరస్తా వద్ద ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఏడుపాయల్లో పార్టీ శ్రేణులు రోహిత్ పేరున వనదుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో మండల అధ్యక్షుడు నరేందర్ గౌడ్, సర్పంచ్ ల పోరం మండల అధ్యక్షుడు వెంకటేశం, మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు కలిమియా, మాజీ జెడ్పిటిసి మల్లప్ప, నాయకులు ముశెట్టి కిష్టయ్య, గోవింద్ నాయక్, శ్రీకాంత్ రెడ్డి, బాపిరెడ్డి, దోసని సంగమేశ్వర్, సుంకరి శివయ్య, ప్రవీణ్ గౌడ్, ప్రసాద్ గౌడ్, ఆంజనేయులు, వల్లందెషి శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన రాజేశ్వర్ రెడ్డి



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ గ్రామానికి చెందిన అక్కోజు ఈశ్వరయ్య మృతి చెందిన విషయం తెలుసుకొన్న ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్‌రెడ్డి ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి, 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే నంగునూర్ మండలం ముండ్రాయి గ్రామానికి చెందిన రాగుల సాయిలు మరణించిన విషయం తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించి, మృతుడి నివాసానికి చేరుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ తక్షణ ఆర్థిక సహాయం కింద 5 వేల రూపాయలు అందజేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఎలాంటి అవసరం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు,నాయకులు పాల్గొన్నారు.

సిద్దిపేట నుండి శభరిమలైకి ప్రారంభమైన మాహా పాదయాత్ర



ప్రజాపక్షం/ సిద్దిపేట : సిద్దిపేట జిల్లా కేంద్రం ననుంచి శబరిమలై వరకు 41 రోజుల మహాపాదయాత్ర వైభవంగా ప్రారంభమైంది. సిద్దిపేట కోటి లింగేశ్వర స్వామి ఆలయం వద్ద రాజు గురుస్వామి, సంఘం మధుసూదన్ గురుస్వామి , గడప నాగ రాజు స్వామి (కరీంనగర్) గురుస్వాముల నేతృత్వంలో ఆలయ ప్రాంగణంలో మహా పూజను నిర్వహించారు. అనంతరం వివిధ దేవత అవతారాలతో కళాకారులు డప్పు చప్పుళ్ళు, మేళ తాళాలతో మహా పాదయాత్రకు ముందు నిలిచి స్వాగతం పలికారు. సిద్దిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, ఎస్సీఎ స్టీకమిషన్ మాజీ చైర్మన్ బక్కి వెంకటయ్యలు మహా పాదయాత్రకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములకు ఇరుముడి కట్టి, భక్తిశ్రద్ధలతో యాత్రకు శ్రీకారం చుట్టారు. శరణు ఘోషతో సిద్ధిపేట ప్రధానవీధులు మార్మోగినాయి.

కోటిలింగేశ్వర స్వామి ఆలయం నుంచి వెంకటేశ్వర స్వామి ఆలయం, పాత బస్టాండ్‌కు చేరుకున్న అయ్యప్ప స్వాములకు భక్తులు అడుగడుగునా స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులను ఇచ్చారు. మహా పాదయాత్ర హైదరాబాద్ రోడ్డులోని పొన్నాల మీదుగా సాగింది. ఈ సందర్భంగా ఆటపాటలు, దేవతామూర్తుల వేషధారణలతో భక్తులు సందడి చేశారు. స్వామియే శరణమయ్యప్ప అంటూ చేసిన శరణుఘోషతో సిద్ధిపేట పట్టణం మార్మోగింది. * ఐదు రాష్ట్రాల మీదుగా 41 రోజుల పాదయాత్ర.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు , కేరళ రాష్ట్రాల మీదుగా 41 రోజులపాటు మహాపాదయాత్ర జరుగుతుందని గురుస్వాములు తెలిపారు. చివరిగా శబరిమలై చేరుకుని అయ్యప్ప మహాపాదయాత్రికులు అయ్యప్ప స్వామిని దర్శించుకుంటారని తెలిపారు. అయ్యప్ప స్వామి యాదవ రెడ్డి సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అయ్యప్ప స్వాములకు ఘనంగా వీడ్కోలు పలికారు.

ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం / నిజాంపేట : నిజాంపేట మండల కేంద్రంగా స్థానిక రేణుక ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డైనమిక్ హీరో మైనంపల్లి రోహిత్ రావు మెదక్ ఎమ్మెల్యేగా గెలుపొందిన నుంచి అనేక సంక్షేమ పథకాలు గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందాడని ఆయన ఇంకా నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల్లో చేపట్టి భగవంతుని ఆశీస్సులతో ఇంకా జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

32 ఏళ్ల పాటు సహకార శాఖలో విశిష్ట సేవలందించిన ఏ. అంజనేయులు



ప్రజాపక్షం /సంగారెడ్డి : సహకార శాఖలో సీనియర్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ గత 32 సంవత్సరాలుగా విశిష్ట సేవలందించిన ఏ అంజనేయులు పదవీ కార్యక్రమం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింతప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగిగా 32 సంవత్సరాల పాటు అంకితభావంతో విధులు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఉద్యోగ జీవితంలో ఎన్నో భాద్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు శాఖకు సేవలందించిన అంజనేయులు సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసి ఎంఎస్ చైర్మన్ మల్కాపురం , శివకుమార్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ,జావిద్ అలీ, జిల్లా కార్యదర్శి రవి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, సహకార శాఖ అధికారులు ,ఉద్యోగులు , సిబ్బంది కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కెటిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అనంత్ రెడ్డి



ప్రజాపక్షం /కొండాపూర్ : బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను గుంతపల్లి గ్రామ సర్పంచ్ పడమటి అనంత్‌రెడ్డి, కోకాపేట్ లోని కేటీఆర్ నివాసంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలసి తిరుపతి నుంచి తీసుకొచ్చిన శ్రీవారి ప్రసాధాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ అనంత్‌రెడ్డితో మాట్లాడుతూ భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ మళ్లి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి యువత ముందుండే కృషి చేయాలని ,ప్రజల్లోకి వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి భవిష్యత్‌లో మంచి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

-మాజీ జెడ్పిటిసి మహేశ్‌గుప్తా



ప్రజాపక్షం/శివ్వంపేట : బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని తాజా మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా అన్నారు. ఆదివారం మండలంలోని లింగోజిగూడ గ్రామానికి చెందిన రేణుక కుటుంబానికి రూ. 5వేలు, అదేతండాకు చెందిన మాలోత్ సిద్దుకు రూ. 5వేలు ఆర్థిక సహాయాన్ని మాజీ జడ్పీటీసీ మహేశ్‌గుప్తా సర్పంచ్‌తో కలసి అందజేశారు. అనునిత్యం నిరుపేద ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాసంపల్లి అమృతఅశోక్‌గౌడ్, నాయకులు అరవింద్‌గౌడ్, నర్సింలు, రాజు, రమేశ్, నాగరాజు, సాయిరాం, కిష్టాగౌడ్, గ్రామస్థులు ఉన్నారు.

దేశ ద్రోహకర విధానాలను అమలు చేసేది మోడీ ప్రభుత్వమే

ప్రజాపక్షం/ వరంగల్: భూమికోసం, భుక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం జరిగే పోరాటాలలో భాగస్వాములు కావాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు అన్నారు. 1975 సంవత్సరంలో నాటి ప్రధాని ఇందిరాగాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించిన సమయంలో నరహంతక వెంగళరావు ప్రభుత్వం నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి పొట్ల రామ నర్సయ్యను ఎన్కౌంటర్ పేరున హత్య చేసి 50 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఆయన సంస్మరణ సభలు జరపాలని అలాగే సిపిఐ ఎంఎల్ కేంద్ర కమిటీ కార్యదర్శి కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 42వ సంస్మరణ కార్యక్రమాన్ని జరపాలని పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ పిలుపులో భాగంగా ఆది



వారం ఖిలా వరంగల్ పడమర కోట సెంటర్ లో న్యూడెమోక్రసీ పార్టీ శ్రేణులు రామ నర్సయ్య ను స్మరించుకుంటూ కార్యక్రమం చేశారు. ముందుగా గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు పార్టీ జెండా ను ఎగరవేశారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి విప్లవోద్యమంలో అమరులైన వీరులకు జోహార్లు తెలిపారు. ఈ సందర్భంగా రాచర్ల బాలరాజు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశంలో బ్రాహ్మణీయ ఫాసిస్టు పాలనను కొనసాగిస్తూ రాజ్యాంగపరంగా ఉండే ప్రజాస్వామ్య హక్కులను కూడా కాలరాచి వేస్తున్నదని విమర్శించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానాలను అమలుపలుస్తామని నీతి వాఖ్యాలు చెబుతూ చట్టసభలను చెత్త సభలుగా మార్చిందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్, ఏఐకెఎంఎస్ జిల్లా కోశాధికారి బండి వెంకటేశ్వర్లు, ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి గద్దల ప్రభాకర్, పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు గంద్రాతి హరిబాబు, ఇనుముల కృష్ణ, ఎండి అక్బర్, సుద్దాల వీరయ్య, చంద్రమౌళి, ఫర్హాన్ తదితరులు పాల్గొన్నారు.

ఇసీకి వ్యతిరేకంగా ఢిల్లీలో కాంగ్రెస్ నిరసన



ప్రజాపక్షం/నెక్కొండ: ఎన్నికల సంఘం(ఈసీ) తీరుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బయలుదేరారు. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది లావుద్య తిరుమల్ చౌహాన్, నెక్కొండ, సురుపెల్లి పిఏసిఎస్ చైర్మన్‌లు చల్లా శ్రీపాల్‌రెడ్డి, మదాటి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి సాయికృష్ణ, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, పతిపాక సర్పంచ్ లావుద్య సామ్య నాయక్‌తో పాటు పలువురు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఢిల్లీకి తరలివెళ్ళారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై బిఆర్ఎస్ ప్రత్యేక దృష్టి



ప్రజాపక్షం/నెక్కొండ: గ్రాడ్యుయేట్ ఎంఎల్సీ ఎన్నికలలో ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు గ్రామాల వారీగా నమోదైన ఓటర్ల వివరాలను సమీక్షించేందుకు బిఆర్ఎస్ పార్టీ రంగంలో దిగింది. ఇందులో భాగంగా సోమవారం ఉదయం 10.30గంటలక నెక్కొండలోని మహేశ్వర గార్డెన్స్‌లో పార్టీ నేతల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించున్నారు. శాసనమండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఎంఎల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఈ సమావేశానికి హాజరై గ్రామాల వారీగా ఓటరు నమోదు పురోగతిని సమీక్షించనున్నారు. మండలంలోని అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, ఎంఎల్సీ గ్రామ ఇన్‌చార్జిలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఓటరు నమోదు వివరాలతో సమావేశానికి హాజరుకావాలని పార్టీ వర్గాలు కోరాయి. గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదును క్షేత్రస్థాయిలో ఎంత వరకు తీసుకెళ్ళారమే అంశంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్లవాడ పిఏసిఎస్ చైర్మన్ ఆవుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ తూర్పులో బిజెపిలోకి మైనార్టీల చేరికలు

ప్రజాపక్షం/ఖిలా వరంగల్: వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పోచమ్మ మైదాన్ 22వ డివిజన్‌కు చెందిన వివిధ పార్టీ మైనార్టీ కార్యాకర్తలు బిజెపిలో చేరారు. సిపిఎం రాష్ట్ర మైనార్టీ సహాయ కార్యదర్శి ఎండి అక్బల్ పాషా ఆధ్వర్యంలో సుమారు 50 మందికి పైగా కార్యకర్తలు బిజెపి రాష్ట్ర నాయకుడు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు సమక్షంలో పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా ప్రదీప్‌రావు మాట్లాడుతూ బిజెపి ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకం కాదని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం, సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతి కోసం పార్టీ కృషి చేస్తోందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర



మోదీ అనుగుణంగా వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నూతనంగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు బిజెపి సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడంతో పాటు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, సంఘని జగదీశ్వర్, విప్ప సుధాకర్, ఎండి పాషా, జన్ను సుబ్రహ్మణ్యం, బల్కూరి రాజు, జన్ను నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

'సర్' ప్రక్రియను వెంటనే రద్దు చేయాలి

ప్రజాపక్షం/ నర్సంపేట : మోదీ ప్రభుత్వం సర్ ప్రక్రియ పేరుతో ఆకారణంగా ఓట్ల తొలగింపును చేపట్టి రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్నదని, అందుకు ఎన్నికల కమిషన్‌ను తమ జేబు సంస్థగా వాడుకుంటున్నదని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ విమర్శించారు. ఆదివారం ఎంసిపిఐ(యు) నర్సంపేట పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన సర్ ప్రక్రియను వెంటనే రద్దు చేయాలని, సీఈవో జ్ఞానేశ్ కుమార్ ను బర్తరఫ్ చేయాలని, నిర్బంధాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ నర్సంపేట అంగడి సెంటర్లో ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ చిత్ర పటాలను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం దొడ్డిదారిన అధికారాన్ని కోల్పోకుండా కాపాడుకునేందుకు కుట్రలు చేస్తున్నదని, ఈక్రమంలో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను తొలగించేందుకు ప్రయత్నిస్తూ ఎన్నికల కమిషన్ను ఉపయోగించుకుంటున్నదని అందుకు తగిన విధంగా ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ ప్రత్యేక ఓటర్ల సవరణ పేరుతో ప్రణాళికను రూపొందించి దేశవ్యాప్తంగా



సుమారు 13కోట్ల ఓటర్లను తొలగించారని, అలాగే రాష్ట్రంలో సుమారు 80 లక్షల ఓటర్లను తొలగించే ప్రక్రియ జరుగుతుందన్నారు. తద్వారా మనిషి బ్రతికి ఉండగానే భారత పౌరుడిగా హత్య చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబూరావు, వంగల రాగసుధ, నాగెల్లి కొమురయ్య, డివిజన్ నాయకులు డాక్టర్ కోటేశ్వర్, కర్న సాంబయ్య, రాకేశ్, గణిపాక బిందు, పాపయ్యలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదం కాలు విరిచింది...కూలీ బతుకును కష్టాల్లోకి నెట్టింది!

ప్రజాపక్షం/నెక్కొండ: రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కూలీ జీవితం ప్రమాదంతో ఒక్కసారిగా తలకిందులైంది. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పనికర గ్రామానికి చెందిన ఓగ్గుల లక్ష్మీనారాయణ ఎస్సి సామాజిక వర్గానికి చెందిన ఇతను రోజు వారీగా పనిలోకి వెళ్ళి వరంగల్ సమీపంలోని గీసుకొండలో నూతనంగా గృహ నిర్మాణ పనుల సందర్భంగా ప్రమాదవశాత్తు గోడపైన పడి కాలు విరిగించుకున్నాడు. చికిత్స అనంతరం కాలుకు కట్టు కట్టి పంపడంతో ప్రస్తుతం కూలీ పనులకు



వెళ్లలేని దుస్థితి నెలకొంది. భార్య ఆసుపత్రిలో పనిచేస్తుండగా, కుమారుడు హైదరాబాద్‌లో ప్రయివేట్ ఉద్యోగం చేస్తున్నాడు. రోజువారీ కూలీ పనులే ఆధారంగా జీవించిన తనకు ప్రమాదం ఉపాధిని దూరం చేసిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. తన వైకల్య పరిస్థితిని వైద్యాధికారులు పరిశీలించి వికలాంగుల ధృవీకరణ పత్రం మంజూరు చేయడంతో పాటు అర్హత మేరకు దివ్యాంగుల పింఛన్ అందించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాడు. ప్రమాదం ఎవరికైనా జరగొచ్చు. కానీ ఆపదలో ఉన్న నిరుపేదకు ప్రభుత్వ భరోసా అందడం మానవత్వానికి నిదర్శనం. అధికారులు స్పందన కోసం లక్ష్మీ నారాయణ ఎదురుచూస్తున్నాడు. కనీసం ఉండడానికి ఇల్లు సైతం లేదు. ఇక గృహం గత సంవత్సరం భారీ వర్షాలకు ఒక సైడు మొత్తం కొట్టుకుపోయింది. దీనితో ఆ కుటుంబం పరదాలు కట్టుకుని నేటికి జీవిస్తుంది. అదే ఇంటిలో గత సంవత్సరం ప్రభుత్వం కూలిపోయిన ఇళ్లకు ఎలాంటి సహాయం అందించలేదు. ప్రస్తుతం ప్రభుత్వం కానీ అధికారులు కానీ స్పందించి సహాయం చేస్తారని ఓగ్గుల లక్ష్మీ నారాయణ కుటుంబం ఎదురుచూస్తుంది.

శాశ్వత జీవితపని కార్డును ప్రతీ సభ్యుడూ తీసుకోవాలి



ప్రజాపక్షం/ నర్సంపేట : భవన నిర్మాణ రంగంలో కార్మికులు ప్రతి సభ్యుడు జీవిత భద్రతలో శాశ్వత జీవితపని కార్డు తీసుకోవాలి ఆసంఘం జిల్లా అధ్యక్షుడు చిలువేరు రాజేందర్, డివిజన్ అధ్యక్షులు కాటబోయిన సాంబయ్యలు అన్నారు. నర్సంపేట మండలంలోని కమ్మపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పతి కార్మికుడు సంఘం నియమ నిబంధనలకు క్రమ శిక్షణతో తమ తమ వృత్తిలో కొనసాగుతూ ప్రతి సభ్యుడు జీవిత భద్రతలో శాశ్వత జీవితపని కార్డు తీసుకోవాలి. ప్రతి కాల పరిమితిలో రెన్యూవల్ చేస్తూ కుటుంబానికి తగు న్యాయం చేయాలని అన్నారు. పనిలో క్రమశిక్షణ లేని వారికి సంఘం అనేక రకాల శిక్షలకు గురికాకుండా సక్రమ రీతిలో జీవితంలో ఎదుగుతూ అనేక సంఘాలకు ఆదర్శం కావాలన్నారు. కమ్మపల్లి గ్రామ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం గ్రామ నూతన కమిటీ అధ్యక్షుడు గడ్డం ప్రవీణ్‌ను ఎన్నిక చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు వేముల శ్రీనివాస్, పసునూరు వెంకటేశ్వర్లు, కమ్మపెల్లి గ్రామ అధ్యక్షుడు గడ్డం ప్రవీణ్, బిల్లా రాజేష్, కోమటి సుమన్, తడక ప్రసాద్, అల్లే నవీన్ తదితర పాల్గొన్నారు.

107వ ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రాష్ట్ర అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్



ప్రజాపక్షం/ నర్సంపేట : నర్సంపేట పట్టణంలో ఏఐటియూసి ఆవిర్భావ 107వ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. నర్సంపేట వ్యవసాయ రైతు మార్కెట్ ప్రహరీ గోడ ప్రాంగణంలో ఏఐటియూసి జెండా ఆవిష్కరణ కార్యక్రమం అధ్యక్షుడు ఎడ్ల నాగులు ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఏఐటియూసి రాష్ట్ర అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్ పతాకావిష్కరణ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రాలలో కార్మికులపై జరుగుతున్న అక్రమాలు కొత్త కొత్త జీవోలతో కార్మిక జీవితాలు కుటుంబాలు రోడ్డున పడే విధంగా చేస్తున్న ప్రభుత్వాలనుండి కార్మికుడి స్వేచ్ఛ సరి అయిన జీవులతో చట్టాలు కార్మిక హక్కులు సాధించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎడ్ల నాగులు, పొదల కనకమల్లు, గొరై కుమారస్వామి, చీకటి పాణి, బొజ్జ లక్ష్మయ్య, రాధారపు వెంకన్న, పిడుగు మొగిలి, తొగరు రమేష్, నిరగాని లక్ష్మణ్, ముత్యాల రంజిత్ తదితరులు పాల్గొన్నారు

నిజాయితీతోనే సంస్థకు సమృద్ధి

ప్రజాపక్షం / మందమర్రి: నిజాయితీ, నైతిక విలువలు, పారదర్శకతతో విధులు నిర్వర్తిస్తూ అవినీతి రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ పిలుపునిచ్చారు. కేంద్ర విజిలెన్స్ కమిషన్ (సివిసి) ఆదేశాల మేరకు నిజాయితీతో సమృద్ధి అనే నినాదంతో చేపట్టిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను శనివారం మందమర్రి సిఇఆర్ క్లబ్, రామకృష్ణాపూర్ ఆర్‌కెసిఒఎ క్లబ్, ఇల్లందు క్లబ్‌లలో ఆయన అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ వారోత్సవాలను నవంబర్ 1 వరకు అన్ని గనులు, విభాగాల్లో విస్తృతంగా చేపడుతున్నట్లు తెలిపారు. సింగరేణి పురోగతిలో ఉద్యోగులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ సంస్థ ప్రతిష్ఠను కాపాడాలని సూచించారు. అనంతరం ఉద్యోగులతో కలిసి విజిలెన్స్ సత్యనిష్ఠ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా సేవా అధ్యక్షురాలు శ్రీవాణి రాధాకృష్ణ, వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా దండారి సంబరాలు



ప్రజాపక్షం/నేరడిగొండ: నేరడిగొండ మండలం లక్కంపూర్ గ్రామంలో ఆదివాసీల ఆరాధ్య పండుగ దీపావళి దండారి సంబరాలు ఆదివారం నియమ నిష్టలతో ప్రారంభమయ్యాయి. గ్రామ పటేల్ ఇంటి ముందు గల జెండా గద్దె వద్ద గుస్సాడీ వేషధారణ సామగ్రికి సర్పంచ్ సుజాత గంగాధర్, గ్రామ పెద్దలు ప్రత్యేక పూజలు చేశారు. రాబోయే ఐదు రోజుల పాటు గూడెల్లో గుస్సాడీ నృత్యాలు కొనసాగుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజనులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం వేలం

ప్రజాపక్షం/మోర్తాడ్ : నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని ఎక్సైజ్‌శాఖ కార్యాలయంలో 5న ద్విచక్రవాహనం వేలం వేయనున్నట్లు మోర్తాడ్ ఎక్సైజ్ శాఖ సిఐ గుండప్ప ఒక ప్రకటనలో తెలిపారు. నాటుసారా కేసులో పట్టుబడిన ఈ ద్వి చక్ర వాహనం 5న ఉదయం 10 గంటలకు మోర్తాడ్ ఎక్సైజ్‌శాఖ కార్యాలయంలో వేలం నిర్వహించబడునని, వేలంలో పాల్గొనదలచిన వారు 25శాతం ఇఎండి చెల్లించి వేలం పాటలో పాల్గొనాల్సిందిగా సిఐ గుండప్ప తెలిపారు.

ఆర్మీ మాజీ సైనికుడు మాలవత్ సీతారామ్‌కు ఘనస్వాగతం



ప్రజాపక్షం/నిజామాబాద్ : భారత సైన్యంలో 17 ఏళ్ల పాటు అంకితభావంతో సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన నగరానికి చెందిన మాజీ సైనికుడు సీతారాం నిజామాబాద్ రైల్వేస్టేషన్‌లో ఘనస్వాగతం లభించింది. దేశ రక్షణే ధ్యేయంగా సుధీర్ఘ కాలం సైన్యంలో విధులు నిర్వర్తించి స్వస్థలానికి చేరుకున్న సీతారామ్‌కు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రియల్ టైగర్స్ సైనికులు, వారి కుటుంబ సభ్యులుఆత్మీయ స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలతో అభినందించి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సైన్యంలో 17 ఏళ్ల పాటు విశిష్ట సేవలందించిన సీతారామ్‌ను రియల్ టైగర్స్ సభ్యులు అభినందించారు. దేశ సరిహద్దుల్లో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశ రక్షణ కోసం నిరంతరం శ్రమించే సైనికుల సేవలు వెల కట్టలేనివని, సైనికుల త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో 1వ టౌన్ ఏసిపి హౌస్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎఎస్ఐ బన్సీలాల్, ఉమ్మడి జిల్లా రియల్ టైగర్స్ సైనికులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొని సీతారామ్‌కు అభినందనలు తెలిపారు. దేశ సేవ చేసిన సైనికుడికి లభించిన ఈ ఆత్మీయ స్వాగతం రైల్వేస్టేషన్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఢిల్లీ ర్యాలీకి పాదయాత్రగా కాంగ్రెస్ శ్రేణులు



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహిస్తున్న భారీ ర్యాలీలో పాల్గొనేందుకు నిర్మల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.తెలంగాణ భవన్ నుంచి రామ్‌లీలా మైదానం వరకు పాదయాత్రగా బయలుదేరి తమ సంఘీభావాన్ని చాటుకున్నారు.నిర్మల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి శ్రీహరి రావు ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర కొనసాగింది. నిర్మల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు హరీశ్,మహేందర్‌తో పాటు పలువురు ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న ఈ ర్యాలీలో పాల్గొనేందుకు జిల్లా నుంచి నాయకులు, కార్యకర్తలు ఢిల్లీకి చేరుకున్నారు. తెలంగాణ భవన్ వద్ద నుంచి కాంగ్రెస్ జెండాలు చేతబట్టి నినాదాలు చేస్తూ రామ్‌లీలా మైదానం వైపు పాదయాత్రగా సాగారు. పార్టీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు కదిలారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా నాయకులు,కార్యకర్తలు భాగస్వాములు కావడం ద్వారా పార్టీ శ్రేణుల సమీకరణ,ఐక్యతను చాటే ప్రయత్నం చేశారు. జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు హాజరుకావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

ఇంటిని కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



ప్రజాపక్షం/నిజామాబాద్ : జెసిబితో పొలంలోని (పాం హౌస్) ఇంటిని కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తిప్పలూరి నారాయణరెడ్డి కోరారు. ఆదివారం ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మోపాల్ మడలం సిర్పూర్ గ్రామశివారులో తన స్వంత పొలం వద్ద సర్వే నెం. 602/140 పరిధిలో 2008లో ఫామ్‌హౌస్ నిర్మించుకున్నామన్నారు. 2006 జూన్ 26న తాళ్ల పద్మబాయి నుంచి ఈ భూమి కొనుగోలు చేశానని, 2008లో అదే భూమిలో నాలుగు గదులో కూడిన ఇంటిని నిర్మించుకుని గత 20 ఏళ్లుగా వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నానన్నారు. గత కొన్ని రోజులుగా ఈ పొలం మాదేనని కొంత మంది ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అక్టోబర్ 31న జుట్టు మహారాజ్ ఆయన శిష్యులు కలసి నాలుగు గదులతో ఉన్న ఇంటిని నేల మట్టం చేశారన్నారు. మాట్లాడుకుందామని చెప్పిన కూడా వినకుండా సామాను బయట పడేసి జెసిబితో కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భూమిపై 20242025 లో రెండుసార్లు భూసర్వే చేయించారన్నారు. దాదాపు పది లక్షల నష్టం వాటిల్లిందని కొందరు రాజకీయ నాయకుల ప్రమేయం ఉందని బాధితుని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్థానిక ఎస్సైకి ఫిర్యాదు చేశానని, న్యాయం జరగకపోతే అధికారులను కలుస్తానన్నారు. తన స్వంత పొలంలో ఉన్న ఇంటిని కూల్చిన వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.

జిల్లాలో ప్రశాంతంగా ఎన్ఎంఎంఎస్ పరీక్ష

ఐదు పరీక్ష కేంద్రాల్లో నిర్వహణ
889 మందికి 866 మంది విద్యార్థుల హాజరు



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల విభాగం ఆధ్వర్యంలో ఆదివారం నిర్మల్ జిల్లాలో నిర్వహించిన జాతీయ ప్రతిభా ఉపకార వేతన పరీక్ష (ఎన్ఎంఎంఎస్) ప్రశాంతంగా ముగిసింది.జిల్లాలో ఏర్పాటు చేసిన ఐదు పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరీక్ష నిర్వహించినట్లు జిల్లా విద్యాధికారి దర్శనం భోజన్న తెలిపారు. పరీక్షకు మొత్తం 889 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 866 మంది హాజరయ్యారని, 23 మంది గైర్హాజరయ్యారని వెల్లడించారు. మొత్తం హాజరు శాతం 97.41గా నమోదైనట్లు పేర్కొన్నారు.జిల్లాలోని ఐదు పరీక్ష కేంద్రాల్లో విద్యార్థుల హాజరు వివరాలు ఇలా ఉన్నాయి. బైంసా ఉన్నత పాఠశాలలో 146 మందికి గాను 138 మంది, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల బైంసాలో 143 మందికి 143 మంది హాజరయ్యారు. జుమ్మెరథ్‌పేట్ పాఠశాలలో 173 మందికి గాను 170 మంది, సోమవార్‌పేట్ బాలికల ఉన్నత పాఠశాలలో 173 మందికి 171 మంది, ఖానాపూర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 254 మందికి గాను 244 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. పరీక్షల నిర్వహణ కోసం ప్రతి కేంద్రంలో 20 మంది విద్యార్థులకు ఒకరు చొప్పున పంచాయతీరాజ్ శాఖకు చెందిన కార్యదర్శులను పర్యవేక్షకులుగా నియమించినట్లు డీఈఓ తెలిపారు. వీరితోపాటు ప్రతి పరీక్ష కేంద్రంలో ముఖ్య పర్యవేక్షకుడు, విభాగాధికారి, సిట్టింగ్ స్క్వాడ్,ఆకస్మిక తనిఖీ బృందం, కేంద్ర స్థాయి పరిశీలకులను నియమించి పరీక్షలను పర్యవేక్షించినట్లు వెల్లడించారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి పరీక్ష కేంద్రంలో పోలీసు సిబ్బందితోపాటు వైద్య సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని పేర్కొన్నారు.పరీక్ష కేంద్రాలను సందర్శించిన అధికారులు : జిల్లా విద్యాశాఖ అధికారులు,ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ వివిధ పరీక్ష కేంద్రాలను సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు.విద్యార్థుల హాజరు,పరీక్షల నిర్వహణ,పర్యవేక్షణ ఏర్పాట్లను తనిఖీ చేశారు. మొత్తంగా జిల్లాలో ఎన్ఎంఎంఎస్ పరీక్ష ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసిందని జిల్లా విద్యాధికారి దర్శనం భోజన్న వెల్లడించారు.

రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్



ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి : మండల కేంద్రంలోని కెబిఎ ఇండోర్ స్టేడియంలో ఆదివారం కమ్మర్‌పల్లి బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీపాద రాజేంద్రచారి స్మారక తెలంగాణ స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సభాధ్యక్షుడు లుక్క గంగాధర్ అధ్యక్ష తన జరిగిన కార్యక్రమంలో ఆర్మూర్ సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ రాజేంద్రచారి మరణం కెబిఎకు, వారి కుటుంబానికి తీరని లోటని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. యువత క్రీడల్లో పాల్గొని గ్రామానికి, రాష్ట్రానికి దేశానికి పేరు తీసుకరావాలన్నారు. కెబిఎవారు ముమ్ముందు ఇలాంటి టోర్నమెంట్ నిర్వహించి సామాజిక సేవలు మీ వంతు పాత్రను నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ హారిక, రిటైర్డ్ ఎంఇఒ దేవేందర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవేందర్, బిజెపి నేత రమేష్, సుంకెట బుచ్చన్న, క్లబ్ సలహాదారులు అహ్మద్, కిషన్, రమేష్, గంగాధర్, గోపి, లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థి సత్తా



ప్రజాపక్షం/నేరడిగొండ: మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థి విద్యావర్ధన్ అండర్17 రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి ఇటు ప్రభుత్వ పాఠశాలకు అటు సన్‌రైజర్ క్రికెట్ అకాడమీకి మంచి గుర్తింపు తీసుకువచ్చాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో క్రీడాకారునిఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రమణ, పీడీ జాదవ్ జగదీష్, ఆనంద్ బాబు, ఉపాధ్యాయ బృందం, ఫిరోజ్‌లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాక్ పార్లమెంట్‌లో ఆదిలాబాద్ విద్యార్థుల ప్రతిభ



ప్రజాపక్షం/ఆదిలాబాద్: హైదరాబాద్ ఎస్‌సిఇఆర్‌టి ఆడిటోరియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి మాక్ పార్లమెంట్‌లో ఆదిలాబాద్ జిల్లా విద్యార్థులు అద్భుత ప్రతిభ చాటారు. గుడిహత్నూర్ టిజిఎంఎస్ విద్యార్థి ముండే సాయినాథ్ తన వాగ్ధాటి, సభా పటిమతో బెస్ట్ మాక్ పార్లమెంటేరియన్ అవార్డును గెలుచుకుని జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు. ఇచ్చోడ టిజిటిడబ్ల్యుయుఆర్‌జెసిలో 9వ తరగతి చదువుతున్న రాథోడ్ సిద్ధుకుమార్‌కు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి పాత్రను, ముండే సాయినాథ్‌కు ప్రతిపక్ష సభ్యుడి పాత్రను కేటాయించారు. ఇద్దరూ తమ పాత్రలను అత్యంత ఆత్మవిశ్వాసంతో పోషించగా, సభలో సాయినాథ్ ప్రదర్శించిన ప్రతిభ అందరి ప్రశంసలు అందుకుంది. ఈ విద్యార్థులకు సిరికొండ పిఎం శ్రీ ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయులు మునేశ్వర్ విజయ్ కుమార్ గైడ్ టీచర్‌గా వ్యవహరించి పార్లమెంటరీ విధానాలు, సభా నియమాలపై తర్ఫీదునిచ్చారు. తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి సుమారు 68 మంది విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్, సమగ్ర శిక్షా స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇ. నవీన్ నికోలస్, ఎఎస్‌పి శ్రీహరి, రాష్ట్ర అకడమిక్ కోఆర్డినేటర్ అర్జున్ తదితరులు హాజరై విద్యార్థులను అభినందించారు.

కెటిఆర్‌కు అపూర్వ స్వాగతం



ప్రజాపక్షం/ఆర్మూర్ : ఆదిలాబాద్ రైతు గర్జన సభకు వెళుతూ మార్గ మధ్యలో ఆదివారం ఆర్మూర్ పట్టణానికి చేరుకున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు పార్టీ జిల్లా అధ్యక్షులు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి, భారీ సంఖ్యలో పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఘనస్వాగతం పలికారు. ఆర్మూర్ నియోజక వర్గం నలుమూలలతో పాటు పట్టణం నుంచి పెద్ద ఎత్తున కదిలిన బిఆర్ఎస్ శ్రేణులు జీవన్‌రెడ్డి నాయకత్వంలో ఆర్మూర్ బైపాస్ రోడ్డు వద్దకు రాగానే కెటిఆర్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ ఈ సందర్భంగా జీవన్‌రెడ్డితో పార్టీ నేతలు కెటిఆర్‌ను గజమాలతో సత్కరించి ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు .అక్కడి నుండి పార్టీ శ్రేణుల కోలాహలం మధ్య సాగిన బైక్ ర్యాలీ అగ్రభాగాన కెటిఆర్ వాహన శ్రేణి ముందుకు కదిలి మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి నివాసానికి చేరుకున్నారు. అనంతరం లంచ్ చేసిన తర్వాత కెటిఆర్ అక్కడి నుండి ఆదిలాబాద్ రైతు గర్జన సభలో పాల్గొనేందుకు వెళ్లారు. ఇదిలా ఉండగా కెటిఆర్‌కు ఘనస్వాగతం పలికే క్రమంలో ఆర్మూర్ పట్టణ మంతా గులాబీమయమైంది. గులాబీ రంగు జెండాలు, ఫ్లెక్సీలతో పట్టణాన్ని అలంకరించారు. కెటిఆర్ కొద్దిసేపు ఆగినా అది ఆర్మూర్ గులాబీ ఆర్మీలో నయా జోష్ నింపింది. తన నాయకత్వంలో కెటిఆర్‌కు స్వాగత కార్యక్రమం విజయవంతం కావటంతో మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేయడమే కాక పార్టీ శ్రేణుల నిబద్ధతను అభినందించారు.